


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 24 జూలై 2025 పేజీలు 10


## రాజీవ్ కనకాలకు రాచకొండ పోలీసుల నోటీసులు

- సినీ నిర్మాత విజయ్ చౌదరిపై హయత్‌నగర్‌లో కేసు నమోదు
- విజయ్ చౌదరికి ప్లాటు విక్రయించిన రాజీవ్ కనకాల
- సదరు ప్లాటును మరో వ్యక్తికి రూ. 70 లక్షలకు అమ్మిన విజయ్ చౌదరి
- లేని ప్లాటును ఉన్నట్లు చూపి మోసం చేశారని బాధితుల ఆరోపణ



హయత్‌నగర్, మేజర్‌న్యూస్: ప్రముఖ సినీనటుడు రాజీవ్ కనకాలకు రాచకొండ కమిషనరేట్ పోలీసులు నోటీసులు ఇచ్చారు. హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పసుమాముల రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 421లోని వెంచర్‌లో రాజీవ్ కనకాలకు చెందిన ఓ వివాదాస్పద ప్లాటు నంబర్69ని సినీ ఇండస్ట్రీకి చెందిన సినీ నిర్మాత విజయ్ చౌదరికి విక్రయించి రిజిస్ట్రేషన్ చేశారు. విజయ్‌చౌదరి సదరు ప్లాటును ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన శ్రవణ్‌రెడ్డి అనే వ్యక్తికి రూ. 70 లక్షలకు విక్రయించారు. ఏడాది కిందట శ్రవణ్‌రెడ్డి తన ప్లాటు పొజీషన్‌ాకు వెళ్లగా.. సదరు నంబర్ ప్లాటు లేకుండా మొత్తంఆనవాళ్లు చెరిపేశారు. విజయ్‌చౌదరిని సంప్రదించగా.. ప్లాట్ ఇవ్వబోనని దానిపై వివాదం నడుస్తోందని, ఏదైనా ఉంటే కూర్చొని మాట్లాడుకుందాం అంటూ.. దాటవేత సమాధానం చెప్పారు. ఏడాది కాలంగా.. ఎన్నిసార్లు సంప్రదించినా.. ప్లాటును చూపకపోగా.. సదరు ప్లాటు ఉన్నదని ఒకసారి.. అసలు లేదని ఒకసారి.. మీకు ఇవ్వను అని మరోసారి.. ఇలా కాలయాపన చేస్తూ వస్తున్నాడు. ఇంటికి వెళ్లి నిలదీస్తే.. మీ అంతు చూస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతుండడంతో బాధితుడు శ్రవణ్‌రెడ్డి హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు విజయ్ చౌదరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా ప్లాటు విక్రయదారు, వెంచర్?భాగస్వామి, దివంగత సినీనటుడు దేవదాస్ కనకాల కుమారుడైన సినీ నటుడు రాజీవ్ కనకాలకు నోటీసులు జారీ చేశారు.

### జిహెచ్‌ఎంసి కార్మికుల ఆరోగ్యం కోసం

# ప్రత్యేక వైద్య శిబిరం

- వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి
- వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్
- మీ ఆరోగ్యమే మా బాధ్యతగా భావించి ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నాం
- జీహెచ్‌ఎంసీ కార్మికులు,ఉద్యోగులను ఉద్దేశించి మేయర్ గద్వాల విజయలక్ష్మి
- పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే సిటీ బాగుంటుంది : కమిషనర్ ఆర్ వి కర్ణన్



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జీహెచ్‌ఎంసీ కార్మికులు, సిబ్బంది ఆరోగ్యం పెంపొందించేందుకే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి సూచనల మేరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లుజిల్లా ఇం చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మిగతా 2లో

## ఎంజిబిఎస్‌లో మహాలక్ష్మి పథకం

### సంబరాల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క -రాష్ట్ర మంత్రులు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200కోట్ల మేరకు ఉచిత ప్రయాణాలు చేసి,రూ.6680 కోట్ల ప్రయాణ ఛార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా బుధవారం మహాత్మాగాంధీ బస్ స్టేషన్‌లో మహాలక్ష్మి పథకం సంబరాలు అంబరాన్ని తాకాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, స్పెషల్ చీఫ్ సెక్రెటరి వికాస్ రాజ్,ఆర్టీసి ఎం.డి. సజ్జనార్,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. మిగతా 2లో

### మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని

## ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ మనుచౌదరి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ :
మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలి నేని మనుచౌదరి అకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ రాధికాగుప్తాతో కలిసి ఆయ న మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఇందులో భాగంగా ఆసుప త్రిలో అందుతున్న వైద్య సేవలపై కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిగతా 2లో

## ఇద్దరు అంతర్‌రాష్ట్ర డ్రగ్స్ సరఫరాదారులను అరెస్టు చేసిన హైదరాబాద్ నార్కొటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ టీమ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నార్కొటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు,బేగంబజార్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో తప్పించుకుని తిరుగుతున్న ఇద్దరు అంతర్ రాష్ట్ర డ్రగ్స్ సరఫరాదారులను బుధవారం అరెస్టు చేసి,వారివద్దనుంచి సుమారు రూ.85లక్షల విలువైన కొకైన్,కంట్రీ పిస్తోల్,పిల్స్,12 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను విలేకరులకు వెల్లడించారు. రాజస్తాన్‌కు చెందిన పవన్ భాటీ (24),హేమ్ సింగ్ కచ్‌వా (26)లు ఇద్దరు డ్రగ్స్‌ను తమకు తెలిసిన వారికి సరఫరా చేసేవారని,వీరిమీద రాజస్తాన్‌లో పాత కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు. రాజస్తాన్‌కు చెందిన జీతేంద్ర పవార్ గత 12ఏళ్ళ క్రితం నగరానికి వచ్చి కాటేదాన్‌లోని ఓ మిఠాయి దుకాణంలో పనిచేస్తుండేవారని,సొంతంగా మిఠాయి దుకాణాన్ని ప్రారంభించి, వ్యాపారంలో బాగా నష్టం రావడంతో, మిఠాయి దుకాణాన్ని మూసివేశాడని ఆయన తెలిపారు. వ్యాపారాల్లో బాగా నష్టం వాటిల్లడంతో, రాజస్తాన్‌కు చెందిన నిందితులు,నగరంలోనున్న వారితో సత్సంబంధాలను పెంచుకుని,గుట్టుగా డ్రగ్స్‌ను అధిక ధరకు అమ్మడం ప్రారంభించారు. తమ పోలీసులకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు హెచ్.ఎన్.ఈ.డబ్ల్యు.టీమ్ రంగంలోకి దిగి,బేగంబజార్ పోలీసులతోకల్సి డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి ఓ కంట్రీమెడ్ పిస్టోల్,రూ.85లక్షల విలువగల వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ తెలిపారు. ఈదాడి కేసు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. వై.వి.ఎస్. సుధీంద్ర పర్యవేక్షణలో,హెచ్.ఎన్.ఈ.డబ్ల్యు. ఇన్‌స్పెక్టర్ జి.ఎస్. డేనియల్,ఎస్.ఐ. సి. వెంకటరాములు ,టీమ్,బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ పి. భరత్ కుమార్ గౌడ్,ఎస్.ఐ. ఎన్.శ్రీశైలం పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జిహెచ్‌ఎంసి కార్మికుల ఆరోగ్యం కోసం

# ప్రత్యేక వైద్య శిబిరం







**మొదటిపేజీ తరువాయి...** ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కృష్ణకాంత్ పార్క్‌లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) కార్మికులు, ఉద్యోగులు, పొదుపు సంఘాల సభ్యుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ప్రారంభించారు. అనంతరం మంత్రి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం కార్మికులకు హెల్త్ కిట్‌లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆసుపత్రులకు వెళ్లకుండానే అవసరమైన పరీక్షలు, మందులు అందించేలా ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర రాజధానిలో ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో జిల్లా రెవెన్యూ, మున్సిపల్, వైద్య సిబ్బంది కలిసి ఈ ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్‌లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేదుకు 169 బస్తీ దవాఖానలు, 91 ప్రైమరీ హెల్త్ సెంటర్లు, 11 స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

30 ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, జిహెచ్‌ఎంసి కార్మికులు, ఉద్యోగులు, సిబ్బంది, పొదుపు సంఘాల సభ్యులు ఉచిత పరీక్షలు తప్పనిసరిగా చేసుకుని అవసరమైన మందులు పొందాలని చెప్పారు. సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు ఈ శిబిరాలు ఉపయోగపడతాయనీ మంత్రి పేర్కొన్నారు.

పేదల సంక్షేమం కు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, సన్నబియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతుందని చెప్పారు. గ్రేటర్ పరిధిలో 53 వేల రేషన్ కార్డులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. వీటి వల్ల 2 లక్షల 31 వేల మందికి ప్రయోజనం కలుగుతుందనీ అన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా అమలు అవుతుందన్నారు. ఇప్పటి వరకూ 200 కోట్ల జీరో టికెట్ ల మైలు రాయిని దాటిందని అన్నారు. తద్వారా 6,700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా చేశారని అన్నారు. గురుకులాల్లో నాణ్యమైన ఆహారం కోసం మెస్ చార్జీలు పెంచామని తెలిపారు. యువతకు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. రానున్న రోజుల్లోనూ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుంది" అని అన్నారు.

మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ...

జీహెచ్‌ఎంసీ కార్మికులు, ఉద్యోగులు, పొదుపు సంఘాల సభ్యుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, గ్రేటర్ హైదరాబాద్‌లోని 30 సర్కిల్‌లలో ఈ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని మేయర్ తెలిపారు. కార్పొరేటర్లు కోరితే డివిజన్ స్థాయిలో కూడా శిబిరాలు నిర్వహిస్తామన్నారు. "కొందరు మహిళా కార్మికులు ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ప్రతి మహిళా ఉద్యోగి తప్పనిసరిగా గైనకాలజీ, సీజనల్ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధులను ప్రారంభంలోనే గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలి" అని ఆమె సూచించారు.

కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ...

క్షేత్ర స్థాయిలో ఫ్రంట్ లైన్ లో ఉంటూ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టేది కార్మికులేనని అన్నారు. అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఎక్కువ ఉంటాయన్నారు. పారిశుద్ధ్య కార్మికులు బాగుంటేనే సిటీ బాగుంటుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరీక్షలు చేసుకునేందుకు ముందుకు రావాలన్నారు. ఈ వైద్య శిబిరాల ద్వారా బేసిక్ నుంచి సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుతుందన్నారు. ఈ శిబిరాల్లో కార్మికుల ఆరోగ్యాన్ని కాంక్షించి అందిస్తున్న కిట్స్ ను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఈ ప్రత్యేక వైద్య శిబిరాలకు మంచి స్పందన లభించింది. జీహెచ్‌ఎంసీ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, కార్పొరేటర్లు, అజారుద్దీన్, నవీన్ యాదవ్ , అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### మల్కాజిగిరి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని

## ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ మనుచౌదరి



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్శనలో కలెక్టర్, ఆసుపత్రులలోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఇక్కడ రోగుల కు అందుతున్న వైద్య చికిత్సను, వైద్య సదు పాయాలను ఆయన అడిగి తెలుసుకున్నా రు. ఆపరేషన్ థియేటర్లను పరిశీలించిన కలెక్టర్, ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాలు, శస్త్రచికిత్సల (ఆపరేషన్ల) సంఖ్య వివరాలను అడిగారు. ఫార్మసీలో ఉన్న మందుల నిల్వ లు, వాటి సరఫరా, ఈ- ఔషధి పోర్టల్ పని తీరు గురించి సమీక్షించారు. అలాగే అబా కార్డుల పంపిణీ, ల్యాబ్ సదుపాయాల కింద తీసుకున్న శాంపిళ్ల వివరాలు, క్షయవ్యాధి రోగుల చికిత్సకు అందుబాటులో ఉన్న సదు పాయాలను అడిగారు. ఇంకా ఆసుపత్రిలో ఏమైనా మౌలిక వసతులు అవసరమా అని వైద్యులను సంబంధిత వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కావల్సిన సదుపా యాలపై ప్రతిపాదనలు తయారు చేసి తన కార్యాలయంలో అందజేయాలని సంబంధి త అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మనుచౌ దరి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో డాక్టర్ శోభారాజ్, డిప్యూటీ సివిల్ సర్జన్, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి (ఇన్‌ఛార్జ్) డాక్టర్ సునీత, జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ అధికారిణి, ఏరియా హాస్పిటల్ మల్కాజిగిరి డాక్టర్ సంగీత్, ఫైనా న్స్ ఆఫీసర్, జిల్లా ఆరోగ్య సేవల సమన్వయ అధికారి ఆర్ అండ్‌బీ శాఖ, తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివృద్ధి శాఖ అధికా రులు, మండల రెవెన్యూ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంజిబిఎస్‌లో మహాలక్ష్మి పథకం



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులుకల్సి ప్రత్యేకంగా ఉత్తమ ఆర్టీసి డ్రైవర్లను, కండక్టర్లను, మహిళా ప్రయాణికులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి రీజినల్ మేనేజర్ శ్రీలత,ఈ.డి.లు పి.వి. మునిశేఖర్,వెంకన్న,ఖాన్, రాజశేఖర్,సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణ్ తండ్రి చిత్రపటానికి దత్తాత్రేయ ఘన నివాళులు

– కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. బీజేపి పార్టీ సీనియర్ నాయకులు, రహ్మత్‌నగర్ డివిజన్ అధ్యక్ష్యులు తంగెళ్ళపల్లి లక్ష్మణ్ తండ్రి స్వార్గీయ తంగెళ్ళపల్లి రాములు దశదిన కర్మ కార్యక్రమంలో హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరై రాములు చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం లక్ష్మణ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఇంటి పెద్ద మరణం కుటుంబానికి తీరని లోటు వారికి ధైర్యాన్ని కల్పించాలని భగవంతుడిని వేడుకున్నారు. మోతీనగర్‌లోని రాయల్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో బుదవారం జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపి పార్టీ సెంట్రల్ జిల్లా అధ్యక్ష్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి లంకాల దీపక్ రెడ్డి , ఆ పార్టీ నగర మాజీ అధ్యక్ష్యులు గౌతం రావు, నేతలు కొలను సత్యనారాయణ, కిలారి మనోహర్, బంగారు ప్రశాంత్, అట్లూరి రామకృష్ణ , దర్శనం నాగేశ్వర రావు, సముద్రాల మల్లేష్ గుప్త, సుప్రియా గౌడ్, భరత్ గౌడ్ తదితరలు పాల్గొన్నారు.

# పరిపూర్ణ వ్యక్తులుగా ఎదగండి : ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: విశ్వవిద్యాలయం కేవలం వినోదం కోసం కాదని, అంకితభావం, పరివర్తన కోసం నిర్దేశించిన ప్రదేశమని,ఇక్కడున్న అత్యుత్తమ వనరులన్నిం టినీ సద్వినియోగం చేసుకుని పరిపూర్ణ వ్యక్తులు గా ఎదగాలని తొలి ఏడాది విద్యార్థులకు గీతం ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా ఉద్బోధించారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం తొలి ఏడాది విద్యార్థుల ఇండక్షన్ కార్యక్రమాన్ని బుధవారం ఆయన వర్చువల్ గా ప్రారంభించారు. కొత్తగా చేరిన విద్యార్థులను విశ్వవిద్యాలయం యొక్క విద్యా వ్యవస్థ,పలు విభాగాలు,ప్రాంగణ జీవితం, విద్యార్థి క్లబ్ లు, కెరీర్ మార్గదర్శక సూచనలు, క్రీడా మౌలిక సదుపాయాలను పరిచయం చేయడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమం ఆగస్టు 1వ తేదీ వరకు కొనసాగనుంది. తన ప్రారంభోపన్యాసంలో, డాక్టర్ ఎర్రోల్ డిసౌజా తొలి ఏడాది విద్యార్థులను గీతం కుటుంబంలోని హృదయపూర్వకంగా స్వాగతించారు. వారంతా జ్ఞాన ఆధారిత సంస్థలో చేరడం సంతోషంగా ఉందని, గీతంలో తరగతి గది లోపల, వెలుపల జ్ఞానం యొక్క విస్తృత, సమగ్ర దృక్పథాన్ని అలవరుస్తామని చెప్పారు. వ్యక్తిత్వ నిర్మాణం, సదుద్దేశ భావాన్ని పెంపొందించుకోవ డం, పాఠ్యేతర కార్యకలాపాలలో విద్యావేత్తలను సమతుల్యం చేయడం యొక్క ప్రాముఖ్యతను వీసీ వివరించారు. ఇకిగై భావన నుంచి ప్రేరణ పొంది, విద్యార్థులు తగిన గుర్తింపును తెచ్చుకోవాలని, స్వీయ అవగాహనను పెంపొందించుకోవాలని, సమాజం పట్ల సేవా భావంతో మెలగాల న్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తును అర్థవంతంగా రూపొందిం చుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని డాక్టర్ డిసౌజా సూచించారు.



గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు విశ్వవిద్యాలయ విద్యా నైపుణ్యాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. దాదాపు 85 శాతం మంది అధ్యాపకులు పీహెచ్ డీ డిగ్రీలను కలిగి ఉన్నారన్నారు. పరిశోధన, ఆవిష్కరణలను ప్రోత్సహించడం కోసం విశ్వవిద్యాలయ స్థాయిలో రూ.250 కోట్లు, ఒక్క హైదరాబాదు ప్రాంగణంలో రూ.30 కోట్లతో అత్యాధునిక ప్రయోగశాలలను నెలకొల్పినట్టు చెప్పారు. గీతం అనుసరిస్తున్న అంతర విభాగ విధానాన్ని వివరిస్తూ, విద్యార్థులు తమ క్రెడిట్లలో 20 శాతం ఓపెన్ ఎలక్టివ్ లుగా తీసుకోవచ్చన్నారు.అంతేగాక, మైనర్ స్పెషలైజేష న్లను కూడా ఏడాది నుంచి ప్రవేశపెడుతున్నట్టు డాక్టర్ డీ.ఎస్. రావు వెల్లడించారు. గీతం కోర్ ఇంజనీరింగ్ డీన్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వి. రామశాస్త్రి, వివిధ ఇంజనీరింగ్ విభాగాధిపతులు, సినియర్ అధ్యాపకులను విద్యార్థులకు పరిచయం చేశారు. విద్యార్థులు చేపడుతున్న ప్రాజెక్టులలో దాదాపు 60 శాతం పరిశ్రమ ఆధారితమైనవి లేదా అంతర్-విభాగ స్వభావం కలిగి ఉండడం వల్ల, ఎక్కువ ప్రయోజనం కలుగుతోందని చెప్పారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం పలు విద్యార్థి క్లబ్బులు ఉన్నాయని, సహ-పాఠ్య కార్యకలాపాలలో చురుకుగా పాల్గొనాలని విద్యార్థులను ఆయన ప్రోత్సహించారు.ఈ ఇండక్షన్ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ పి.త్రినాథరావు సమన్వయం చేశారు. కెరీర్ గైడెన్స్ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ మమతా రెడ్డి, గీతం పూర్వ విద్యార్థులు కొత్త బ్యాచ్ విద్యార్థుల తో సంభాషించి, తగిన మార్గదర్శనం చేశారు. కెరీర్ ప్రణాళిక, వృద్ధిపై పలు అంతర్దృష్టులను పంచుకున్నారు.

## హెరిటేజ్ ఫుడ్స్ నుంచి ఆరోగ్యకరమైన లివో పెరుగు విడుదల




కొండాపూర్ మేజర్ న్యూస్ : దేశంలో ప్రముఖ డెయిరీ సంస్థగా గుర్తింపు పొందిన హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ తాజాగా లివో పెరుగు పేరిట నూతన ఉత్పత్తిని విడుదల చేసింది. సరికొత్త తరానికి, ఆరోగ్యాన్ని ప్రాధాన్యంగా చూసే యువతకు అనుగుణంగా ఈ తేలికపాటి పెరుగు అల్పాహారాన్ని రూపొందించామని సంస్థ ప్రకటించింది. రుచి, పోషణ, సౌలభ్యం అన్నింటినీ సమపాళ్లలో కలిపిన లివో పెరుగు సులభంగా ఎక్కడైనా తినదగిన విధంగా ఉండడం విశేషం. హైద రాబాద్ నగరంలోని విజయత మరియు రత్నదీప్ రిటైల్ దుకాణాల్లో లివో పెరుగు మొదటగా అందుబాటులోకి రానుంది. ఈ మార్కెట్ భాగస్వామ్యంతో నగరంలోని ప్రధాన కొనుగోలు ప్రాంతాల్లో తక్షణ ప్రాచుర్యంతో వినియో గదారులకు చేరువ కావడం లక్ష్యంగా పెట్టుకున్నారు. పొట్టకు తేలికగా ఉండే లివో పెరుగు 5.5 శాతం ప్రొటీన్, కేవలం 1.6 శాతం కొవ్వు మాత్రమే కలిగి ఉంటుంది. 90 గ్రాముల కప్పు ధర రూ.30 గా నిర్ణయించగా, స్ట్రాబెర్రీ, బ్లూబెర్రీ, మామిడిపండు వంటి రుచులలో లభ్యమవుతుంది. అదనంగా షక్కరలేని క్లాసిక్ వెర్షన్ రూ.40కి అందుబాటులో ఉంటుంది. ఈ సందర్భంగా హెరిటేజ్ ఫుడ్స్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి శ్రీదీప్ కేసవన్ మాట్లాడుతూ "స్వచ్ఛమైనది, ఆరోగ్యకరమైనది అనే నినాదంతో రుచిలోనూ రాజీపడకుండా లివోను రూపొందించాం. యువత తమ ఆరోగ్యానికి తగిన అల్పాహారాన్ని ఎంచుకుంటున్న తరుణంలో, అధిక ప్రొటీన్, తేలికపాటి రుచితో కూడిన లివో మంచి ప్రత్యామ్నాయంగా నిలుస్తుంది. 33 ఏళ్లుగా పోషకాహారాన్ని అందిస్తున్న సంస్థగా ఈ కొత్త ప్రయోగం మీద మాకు విశ్వాసం ఉంది" అని పేర్కొన్నారు. లివో మార్కెటింగ్ కోసం హెరిటేజ్ సంస్థ సామాజిక మాధ్యమాలు, క్యూకామర్స్, ఈ-కామర్స్, రిటైల్ స్టోర్ల ద్వారా ప్రచారం నిర్వహిస్తోంది. ప్రభావశీలులతో భాగస్వామ్యం, తాస్టింగ్ క్యాంపెయిన్‌లు, దుకాణాల్లో ప్రదర్శన ద్వారా వినియోగదారులకు చేరువ అవుతోంది. ఈ సందర్భంగా హెరిటేజ్ సంస్థ విలువ ఆధారిత డెయిరీ ఉత్పత్తుల రంగంలో తన నూతన దిశగా మరింత ముందడుగు వేసినట్లయింది. ఆరోగ్యాన్ని ప్రోత్సహించే, ఆధునిక జీవనశైలికి అనుగుణంగా ఉండే ఈ ఉత్పత్తి భారత యువత తత్వాన్ని ప్రతిబింబిస్తుంది.

## ఇక్ఫాయ్ లా స్కూల్ క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు ప్రదానం

సోమాజిగూడ/మేజర్ న్యూస్:హైదరాబాదులో పేరెన్నికగన్న ఇక్ఫాయ్ లా స్కూల్, క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 26న జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డును ప్రధానం చేయనున్నట్లు ఇక్ఫాయ్ లా స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి రవిశేఖర రాజు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ల ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కే. పురుషోత్తం రెడ్డి, ఇక్ఫాయ్ డైరెక్టర్ సుధాకర్ రావు లతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ రచయిత, సలహాదారు మోహన్ గురుస్వామి కి జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈనెల 26న నగరంలోని తాజ్ కృష్ణ హోటల్ లో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందించనున్నట్లు తెలిపారు. క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ తరపున మరో 14 మంది దేశానికి న్యాయ రంగంలో
విశిష్ట సేవలు అందించిన వ్యక్తులు, సంస్థలను అభినందించాలని లక్ష్యంతో బహుమతులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి వారు భావితరాలకు




స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారతదేశంలో ప్రజాస్వామ్యం ముందున్న సవాళ్లు అనే అంశంపై కీలక ఉపన్యాసం ఉంటుందని చెప్పారు. రాజ్యసభ సభ్యుడు సస్మిత్ పాత్రా ఈ అంశంపై సమగ్రంగా ఉపన్యాసిస్తారని తెలిపారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన నలుగురికి జైలు శిక్ష

**- మద్యం తాగి వాహనం నడపొద్దని బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక**

సోమాజిగూడ/మేజర్ న్యూస్:బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన నలుగురికి న్యాయస్థానం జైలు శిక్ష విధించింది. జుబేర్ ఉమర్ ఫరోక్యూ అన్సారీ అనే వ్యక్తికి నాలుగు రోజులు, కుమార్, నాగార్జున రెడ్డి, మరో వ్యక్తి కి రెండు రోజుల జైలు శిక్ష విధించారు.నిందితులను చంచల్ గూడా జైలుకు తరలించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.బంజారాహిల్స్ ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు హెచ్చరికగా పేర్కొంటూ %-%"మద్యం సేవించి వాహనం నడపడం ఒక తీవ్ర మైన నేరం అని,ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుని, జైలు శిక్ష కూడా విధించబడుతుంది," అని పేర్కొన్నారు. పౌరులు రోడ్డు భద్రతకు సహకరించి, మద్యం సేవించి వాహనాలు నడిపే అలవాట్లకు దూరంగా ఉండాలని బంజారాహిల్స్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సాయి ప్రకాష్ గౌడ్ వాహనదారులకు విజ్ఞప్తి చేశారు..

## ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మల్కాజిగిరి 44వ ఇన్‌స్టాలేషన్




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మల్కాజిగిరి సేవలను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. మంగ ళవారం రాత్రి బండచెరువు సమీపం లోని లాల్ వాణి నగర్ గల లయన్స్ క్లబ్ భవనం లో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మల్కా జిగిరి 44వ ఇన్ స్టాలేషన్ కార్యక్రమం జరి గింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి తో పాటుగా ఇన్ స్టాలేషన్ అధి కారి జగన్మోహన్ రెడ్డి, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు ఏ.లింగారెడ్డి, రవీంద్రనాథ్ గుప్తాలు హాజరై నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడు తూ ప్రార్థించే పెదాల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్నారు. లయన్స్ క్లబ్ భవనానికి తన సొంత డబ్బుతో ఒక విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తానని లైన్స్ క్లబ్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చేతులు మీదుగా పేద మహిళలకు ఉచితం గా కుట్టుమిషన్ పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మల్కాజిగిరి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. అధ్యక్షులుగా దంతూరి సాంబశివరా వు, ప్రధాన కార్యదర్శిగా మాశెట్టి శ్రీనివాస్ గుప్తా, ట్రెజరర్ గా సురేందర్ రెడ్డిలు ఏకగ్రీవం గా ఎంపికైనారు. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కమలాకర్ ముత్యాల, మనో హర్ రెడ్డి, ఎస్వీవై రెడ్డి, పాండురంగారావు, దొంతి శ్రీనివాస్, వడ్డే సుబ్బారావు, జీడీ.బాల చందర్ గౌడ్, బద్దం పరశురాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ లోని వివిధ కాలనీలలో చేపట్టబో యే పలు అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన జీహెచ్ఎంసీ కమి షనర్ కర్ణన్‌ను కలిసి వినతి పత్రం సమ ర్పించారు.ఈ సంద ర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విష్ణుపురి ఎక్స్ టెన్షన్ వద్ద రైల్వే ట్రాక్ ప్రక్క గా నాలా, పంచమి హోటల్ నుండి బజరంగ్ చౌరస్తా వరకు సీసీ రోడ్డు, ఓపెన్ జిమ్, బల రాంనగర్ లో పైప్ లైన్, సీసీ రోడ్డు తదితర పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. దీనికి కమిషనర్ కర్ణన్ వెంటనే స్పందించి, జోనల్ కమిషనర్ రవికిరణ్ కు ఫోన్ చేసి వెంటనే నిధులు మంజూరు చేయా లని ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమం లో చంపాపేట్ కార్పొరేటర్ వంగ మధు, అంబర్ పేట్ కార్పొరేటర్ యకరా అమృత తదితరులు పాల్గొన్నారు.

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE IIIRD ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM - IIIRD A.J.M.F.C. COURT MEDCHAL - MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI.
O.S.NO. 540 OF 2025
Between:
Smt. Gadwala Venkatamma & (4) Others ...Plaintiffs
And
The Tahsildar, Malkajgiri Mandal & Another ...Defendants
To,
All Concerned
Whereas the above named Plaintiffs filed the above Suit against them for Declaration of Plaintiffs as legal heirs of late Gadwala Somaiah, pertains to the suit schedule property i.e. All that the residential house bearing H.No. 29-1375/2/17B, on Plot No. 5A, admeasuring 104.0 Sq.Yds., or 86.94 Sq.Mtrs., with a plinth area of 100.0 Sft., of ACC Roof, under Survey Nos. 317, 333 & 334, situated at Deendayal Nagar, Neredmet, Under Malkajgiri Muncipality & Mandal, Ranga Reddy District, and bounded by North : : 20'.0" Wide Road, South : : Plot No. 5, East : Neighbours' Plot, WEST : : Neighbours' Land. Please take the notice that the above O.S. stands posted to 13.08.2024 for your appearance. You are required to appear before above Hon'ble court at 10:30 A.M. on the above date either in person or through an advocate, failing which the matter will be decided ex-parte.
(BY ORDER OF THE HON'BLE COURT )
Sd/- K. Sasidhar Kumar, Advocate,
Flat No - 403, Block No - 5, Prajay Nivas Phase - 2 Mohan Nagar,
Kothapet, Hyderabad - 500102.
Cell No: 9391152589

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది

## -టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్: కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో రేపు జరిగే భాగీదారి సమ్మేళనం నేపథ్యంలో ఆమె బుధవారం విలేకరులతో మాట్లా డారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని కోట నీలిమ అన్నారు. అది భాగీదారి సమ్మేళనంతో మరోసారి స్పష్టమ వుతుందన్నారు.రాష్ట్రంలో బడు గులకు 57 శాతం,దళిత సామాజిక వర్గానికి ఉపముఖ్యమంత్రి పదవిని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు.అంబేద్కర్ ఆలోచనల నుంచి రాజ్యాంగాన్ని నూటికి నూరు శాతం పార్టీతో పాటు ప్రజా పాలనలో అనుసరిస్తున్న తమ పార్టీ చరిత్ర తిరగరాస్తోందన్నారు.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున కార్గే దళిత సామాజిక వర్గానికి చెందిన వారని,రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ బీసీ వర్గానికి చెందిన వారని గుర్తు చేశారు.ఈ మధ్యే ప్రకటించిన జంబో కార్యవర్గంలో ఉపాధ్యక్ష పదవుల్లో 67 శాతం,ప్రధాన కార్యదర్శుల్లో 68 శాతం బడుగు,బలహీన వర్గాలకు ప్రకటించి సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తేల్చిచెప్పిందన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయశాంతి, అద్దంకి దయాకర్ శంకర్ నాయక్ వంటి బీసీ,ఎస్సీ,ఎస్టీలను చట్టసభలకు పంపిందని పేర్కొన్నారు.మరోవైపు నామినేటెడ్ పోస్టుల్లోనూ సామాజిక న్యాయ సూత్రం పాటించిందన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా కులగణన జరిపి అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసిందన్నారు.రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన కులగణనతో ఢిల్లీ పునాదులు కదిలిపోయాయని తెలిపారు. ఆఘమేఘాల మీద దశబ్దాలుగా పెండింగ్ లో ఉన్న జనగణనతో కులగణను చేస్తామని ప్రకటించడం తమ పార్టీ వల్లనేనని కుండ బద్ధలు కొట్టారు.మరోవైపు ఎన్నో ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం చూస్తున్న వారి ఎదురుచూపులు ఫలించేలా దేశంలోనే వర్గీకరణ అమలు చేసిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని ప్రకటించారు.ఇలా కడజాతుల కన్నీళ్లు తుడుస్తూ సామాజిక తెలంగాణ కల సాకారం చేస్తూ దేశానికే దిక్సూచిగా మారింది రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంగా అభివర్ణించారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు




కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజలకు అందించే సంక్షేమ పథకాల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని ఎమ్మెల్యే కేపీ వివేకానంద నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం చింతల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయా డివిజన్ కు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారుల కుటుంబసభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఆరోగ్య ధీమా, కుత్బుల్లాపూర్ ప్రజల సంక్షేమ ప్రదాత, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని అన్నారు. ఆరోగ్యం బాగోలేక మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడు ఈ ఎల్ఓసి సదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, మల్లేష్ గౌడ్, పాపులు గౌడ్, విఠల్, మల్ల చారి, అయోధ్య, వెంకటేష్, రాజా భాయ్, షమీమ్ బేగం, దుర్గా, ఫర్జానా బేగం పాల్గొన్నారు.

# ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించిన వివిధ పార్టీల నేతలు-ఆత్మీయులు-అభిమానులు-వివిధ బస్తీ-కుల సంఘాల ప్రజలు







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకార్వాన్ ప్రాంతానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు,మల్ల యోధుడు ఠాకూర్ జగత్‌సింగ్ 13వ రోజు కర్మకాండ శ్రద్ధాంజలి కార్యక్రమం బుధవారం మధ్యాహ్నం కార్వాన్ చౌరస్తాలోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భారీ ఏత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా ఠాకూర్ జగత్‌సింగ్ కుటుంబీకులు ప్రత్యేకంగా విభిన్న రకాల పూలతో ప్రత్యేకంగా వేదికను ఏర్పాటు చేసి,ఠాకూర్ జగత్‌సింగ్ చిత్రపటానికి ,అన్న,తమ్ముడి కుటుంబీకులు,జగత్‌సింగ్ సతీమణి, కుటుంబ సభ్యులందరుకల్సి పూలమాలవేసి ఎంతో భక్తి,శ్రద్ధపూర్వకంగా శ్రద్ధాంజలి ఘటించారు. శ్రద్ధాంజలి కార్యక్రమానికి వచ్చిన వారందరు ఠాకూర్ జగత్‌సింగ్ చిత్రపటాన్ని చూసి,ఎంతో మంది కన్నీటి దుఖానికి గురిఅయ్యారు. ఆయన అనునిత్యం దానాలు చేసే దానాత్ముడుగా,ఆపదలోనున్న వారిని ఆదుకునే ఆపద్భంధువుగా కుల,మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలనుంచి ప్రత్యేకంగా ఆదరణను చూరగొన్నారని పలువురు తమ పాత జ్ఞాపకాలను స్మరించుకుని కంటనీరు తెచ్చుకున్నారు. కార్వాన్ ప్రజలు ఓ మంచి దానాగుణ శీలుడిని,ఆపద్భంధువును కోల్పోయిందని,ఆయన ఆత్మకు భగవంతుడు శాంతిని చేకూర్చాలని వివిధ పార్టీలకు చెందిన నేతలు,ఆత్మీయులు,అభిమానులు,బంధు,మిత్రులు,వివిధ బస్తీ సంఘాలు,కుల సంఘాలు,యువజన సంఘాలు,ధార్మిక,సామాజీక సంస్థలవారు విచ్చేసి,భగవంతుడిని ప్రార్థించి,చిత్రపటానికి పూలు సమర్పించి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ కుమారులు ఠాకూర్ హీరా సింగ్,ఠాకూర్ సంజయ్ సింగ్‌లు విచ్చిన అందరిని ఎంతో ఆప్యాయతగా పలకరించి,వారందరికి భోజనానికి ఆహ్వానించి,అన్నం తినిపించారు. ఈ శ్రద్ధాంజలి కార్యక్రమానికి గోషామహల్ నియోజకవర్గం ఏమ్మెల్యే టి. రాజాసింగ్ విచ్చేసి,ఠాకూర్ జగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.అదేవిధంగా జగత్‌సింగ్‌తో అవినాభావ సత్సంబంధాలు కలిగిన వి. కుమార్,సీమల జ్ఞానీ పహిల్వాన్,ఠాకూర్ జవహర్ సింగ్,ఉత్తరాపల్లి కృష్ణ,పెద్ద రమేష్,సురేందర్‌రెడ్డి,సంతోష్,అడ్వకేట్ బి. రాజేశ్వర్‌రావు,జగ్‌తప్ ఆశోక్,జొల్ల కిన్నిబాబు,మోయిన్ పహిల్వాన్,బంటు ప్రభాకర్,శంకర్ జాదవ్, బాబు,రాంరెడ్డి,పెద్ద రమేష్ తదితరులు విచ్చేసి,జగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పరామర్శ.....

ఠాకూర్ జగత్‌సింగ్ పహిల్వాన్ దశదిన కర్మను పురస్కరించుకుని హర్యానా రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రత్యేకంగా జగత్‌సింగ్ నివాసానికివిచ్చేసి,కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జగత్‌సింగ్‌తో గతంలో ఉన్న సత్సంబంధాల గురించి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈసందర్భంగా బండారు దత్తాత్రేయ ప్రత్యేకంగా జగత్‌సింగ్ కుటుంబ సభ్యులను ఓదార్చి,తగిన ధైర్యాన్ని నూరిపోశారు.

# రంజింపజేసిన నాటక ప్రదర్శన





రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 23: రసరంజని నాటక సంస్థ నిర్వహణలో ప్రముఖ నాటక రచయిత వల్లూరి శివ ప్రసాద్ రచించిన, కొల్ల రాధా కృష్ణ దర్శకత్వంలో ప్రదర్శించిన అన్నదాత నాటక ప్రదర్శన కళాంజలి హైదరాబాద్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో ప్రదర్శించారు. ఎండలో వానలో ఏడాది అంతా శ్రమించి పంట పండించి ప్రజల కడుపు నింపే అన్నదాత నేటి పరిస్థితుల్లో అతని బ్రతుకు బండి గాట తప్పిన వైనం తెలుపుతూ.. నటీనటులు ప్రదర్శించిన నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రకృతి వైపరీత్యాలు ప్రభుత్వాలు గిట్టుబాటు ధర నిర్ణయంలో తగు చర్యలు తీసుకోక పోవడం వల్ల నాణ్యమైన ఎరువులు పంపిణీ వంటి పలు అంశాలు రైతును సంక్షోభంలోకి నెడుతున్నాయని చక్కగా వివరించారు. వీటిని ఆసరాగా చేసుకుని డ్రగ్ మాఫియా రైతును గంజాయి సాగుకు ప్రోత్సహిస్తూ.. రైతులను నేరస్తుడిగా చట్టం ముందు నిలుపుతుందనే కథాంశంతో అన్నదాత నాటకం ఆసాంతం ప్రేక్షకులను ఆలోచనలోకి నెట్టింది. ప్రతి నెలా టికెట్ పై తెలుగు నాటక ప్రదర్శన ఉద్యమంలా నిర్వహిస్తున్న రసరంజని నాటక సంస్థ నిర్వాహణలో అన్నదాత నాటకం ప్రదర్శితమైందని సంస్థ అధ్యక్షులు డాక్టర్ కెవి రమణ చారి అన్నారు. అనంతరం నటీనటులను అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు నటరాజ్ అరుణ్ కుమార్, రామకోటేశ్వర రావు తదితరులు పర్యవేక్షణ చేశారు.

# బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025 లో సత్తాచాటిన మధురానగర్ ఇండోర్‌స్టేడియం చిన్నారులు

## పోటీల్లో మొత్తం 10 బహుమతులు కైవసం



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: ఈనెల 21న జేఎన్‌టీయూలో జరిగిన "ఇంటర్‌స్కూల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2025" పోటీల్లో మధురానగర్‌కు చెందిన చిన్నారులు సత్తా చాటారు. ఈ టోర్నమెంట్‌లో అత్యద్భుత ప్రతిభ కనబర్చి మొత్తం పది బహుమతులు సొంతం చేసుకున్నారు. వీరంతా కొంతకాలంగా మధురానగర్ దండు చిన సత్యనారాయణ రాజు ఇండోర్ స్టేడియంలో కోచ్ శేషు వద్ద బ్యాడ్మింటన్‌లో శిక్షణ పొందారు. 9 సంవత్సరాల వయసు నుండి 17 సంవత్సరాల ఏజ్ గ్రూప్‌లో ఎంపికైన వీరంతా ఈనెల 21న (సోమవారం) జేఎన్‌టీయూలోని ఎస్ఎల్‌వీ ప్రొ. అకాడమీలో జరిగిన ఇంటర్ స్కూల్ బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభ కనబర్చారని కాలనీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు తెలిపారు. పోటీల్లో అండర్ 9 ఏజ్ గ్రూప్‌లో-4 ప్రైజులు, అండర్ 11 ఏజ్ గ్రూప్‌లో-2 ప్రైజులు, అండర్ 13 ఏజ్ గ్రూప్‌లో 2 ప్రైజులు, అండర్ 15 ఏజ్ గ్రూప్‌లో-1, అండర్ 17 ఏజ్ గ్రూప్‌లో-1. మొత్తం 10 ప్రైజులను ఆరుగురు చిన్నారులు కైవసం చేసుకున్నారని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా (అండర్ 9 ఏజ్ గ్రూప్‌లో నర్శాంత్ సింగిల్స్‌లో 3వ స్థానం, డబుల్స్‌లో విన్నర్), ( సీహెచ్.దర్శిత్ అండర్ 9 ఏజ్ గ్రూప్‌లో సింగిల్స్‌లో విన్నర్, డబుల్స్‌లో విన్నర్), (ఎం.హర్షిత్ రెడ్డి అండర్ 13 ఏజ్ గ్రూప్ బాయ్స్ డబుల్స్‌లో 2వ స్థానం, అండర్ 15 ఏజ్ గ్రూప్ బాయ్స్ డబుల్స్‌లో 2వ స్థానం, అండర్ 17 ఏజ్ గ్రూప్ బాయ్స్ డబుల్స్‌లో 2వ స్థానం సాధించి అబ్బుర పర్చాడు). (ఎం.హ ర్షిత్‌రెడ్డి అండర్ 11 ఏజ్ గ్రూప్‌లో కూడా బాయ్స్ సింగిల్స్‌లో రన్నర్), (బి.సాయి దీక్ష అండర్ 11 ఏజ్ గ్రూప్‌లో బాలికల సింగిల్స్ విభాగంలో 3వ స్థానం), (జి.తన్మయిశ్రీ అండర్ 13 ఏజ్ గ్రూప్ బాలికల సింగిల్స్ విభాగంలో 3వ స్థానం సంపాదించారు). ఈ మేరకు బహుమతులు గెలిచిన బాల, బాలికలను మధురానగర్ సంక్షేమ సమితి అధ్యక్షులు, కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు అభినందించారు. వీరితోపాటు స్టేడియం కోచ్ శేషుకు, పిల్లలను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆర్ యుబి, ఆర్ ఓబీ నిర్మాణ పనులు చేపట్టాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గంలో నూతనంగా చేపట్టబోయే ఆర్ యుబీ, ఆర్ ఓబీ పనులను త్వరగా ప్రారంభించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన సికింద్రాబాద్ రైలునిలయంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్, శ్రీవాత్సవలను, ప్రిన్సిపల్ చీఫ్ ఇంజినీర్ ఆంజనేయరెడ్డి, చీఫ్ ఇంజ నీర్ ఏ.హెచ్ మల్లికార్జున్ లను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..మల్కాజిగిరి నియోజకవర్గంలో రైల్వే గేటుల కారణంగా గంటల కొద్ది వాహనాలు నిలిపివేయాల్సి రావడంతో ఏర్పడుతున్న వాహనదారులు ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి ఇకనైనా మల్కాజిగిరి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఆర్ యుబీ, ఆర్ ఓబి నిర్మాణ పనులను త్వరగా చేపట్టాలని కోరారు. దీనికి రైల్వే జనరల్ మేనేజర్, రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, మురుగేష్,ఉస్మాన్, వంశీ ముదిరాజ్, డోలిరమే ష్, సురేందర్ రెడ్డి, శోభన్ బాబు, ప్రభాకర్, రాజశేఖర్ రెడ్డి, వెంకటేష్, నయీం, శ్రీకాంత్, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్

**- బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు**

కొంపల్లి, మేజర్న్యూస్ః కోట్లాది మంది భారతీయుల ఆకాంక్షను తన పేరుగా మార్చుకొని భారతీయులకు స్వాతంత్ర్య కాంక్షను పెంచిన నిజమైన స్వాతంత్ర్య సమరయోధుడు చంద్రశేఖర్ ఆజాద్ అని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు కొనియాడారు. చంద్రశేఖర్ ఆజాద్ జయంతిని పురస్కరించుకుని బుధవారం నిజాంపేట్లోని వారి కార్యాలయంలో డాక్టర్ దాసి నాగరాజు ఆజాద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ యొక్క పూర్తి పేరు క్రాంతికారి చంద్రశేఖర్ ఆజాద్ అని, ఆజాద్ అసలు పేరు చంద్రశేఖర తివారి అని.. వారు మధ్య?ప్రదేశ్లోని భావ్రా గ్రామంలో జన్మించారని తెలిపారు. చిన్న వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యంపై వ్యతిరేకతాభివృద్ధి చెంది జలియన్వాలా బాగ్ ఘటన విద్యార్థిగా హృదయానికి గాఢంగా హాని చేసిందని, భావోద్వేగానికి పురికొల్పి స్వాతంత్ర్య ఉద్యమ పోరాటానికి పునాది వేసిందన్నారు. పదిహేనేళ్ల వయసులో నాన్-కోఆపరేషన్ ఉద్యమంలో పాల్గొని అరెస్ట్ అయి కోర్టులో తన పేరును జడ్జి అడిగినప్పుడు "ఆజాద్" తన పేరని... "స్వాతంత్రం" తన తండ్రి పేరని "జైలు" తన ఇల్లు అని చెప్పారని గుర్తు చేశారు. అనంతరం కోర్టు 15 కొరడాలతో శిక్షించిన వేళ అతడిపేరు చిరస్థాయిగా ఆజాద్ అయ్యిందని చెప్పారు. ఆజాద్ పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్ వంటి వారి ఆధ్వర్యంలో ఏర్పడిన హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లిక్ అసోసియేషన్ (హెచ్ఎస్ఆర్ఏ)లో కీలక నాయకుడిగా ఎదిగారని, అతని నాయకత్వంలో 1925లో కాకోరి రైలు దొంగతనం, 1928లో లాహోర్లో



జేపీ ?సాండర్స్ కాల్పులు, చెక్కపెట్టు యాజమాన్యంపై ప్రవేశ యత్నాలు వంటి పలు పోరాటాలు చేసి జాతి విముక్తి కోసం ఆజాద్ కీలక పాత్ర వహించారని తెలిపారు. 1931?ఫిబ్రవరి?27న అలహాబాద్లోని ఆల్ఫ్రెడ్స్ పార్క్లో పోలీసులు నివేదిక ఇచ్చిన గూఢచారి ఆధ్వర్యంలో చుట్టుకున్నారు. ఒక యుద్ధంలో చివరి బుల్లెట్ వరకు పోరాడి, బ్రిటిష్ చేతిలో పడకుండా స్వచ్ఛందంగా తనకు తాను చంపుకొన్నారని తెలిపారు. ఈ ఘట్టాన్ని "నా చావు నా చేతుల్లోనే" అని భావించి అమలు చేసుకున్నారని తెలిపారు. ఆజాద్ 1906 జులై 23వ తేదీన జన్మించారాని, 1931 ఫిబ్రవరి 26 తేదీన మరణించారాని.. అతి తక్కువ కాలం బ్రతికినప్పటికీ తరతరాల భారతీయుల ప్రేమానురాగాలు పొందుతున్నారని, వారి హృదయాల్లో చిరంజీవిగా నిలిచారాని కీర్తించారు. ఆ ప్రాంతాన్ని ఇప్పుడు చంద్రశేఖర ఆజాద్ పార్క్ అని పిలుస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో కారుణ్య వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికి చేస్తా : కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ గడ్డ వద్ద మంజీర వాటర్ నీరు డ్రైనేజ్ తో కలసి అపరిశుభ్రంగా నీరు సరఫరా అవుతుండటం వల్ల త్రాగు నీరు సమస్య వస్తున్నందున హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి సిబ్బందితో లీకేజీ పనులను కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ మంజీర వాటర్ నీరు డ్రైనేజ్ తో కలసి అపరిశుభ్రంగా నీరు సరఫరా అవుతుండటం వల్ల త్రాగు నీరు సమస్య వస్తుందన్నారు. అలానే ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, డివిజన్ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని తెలిపారు. అదేవిధంగా డివిజన్ లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి మేనేజర్ ప్రియాంక, డ్రైనేజ్ సూపర్వైజర్ నరేంద్ర, డివిజన్ నాయకులు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న : వంశీ ముదిరాజ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని బీఆర్ఎస్ సీనియర్ నేత వంశీ ముదిరాజ్ అన్నారు. మౌలాలి డివిజన్ పరిధిలోని ఎస్ పీ నగర్ నల్లపోచమ్మ, ఎర్ర పోచమ్మ దేవాలయం ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నప్రసాదం పంపిణీకి ఆయన ముఖ్య అతిథిగా హజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బాలస్వామి, రాందాసు నాగరాజు, దుర్గేష్, మదన్ మూర్తి తదితరులు ఉన్నారు.



# ఆరోగ్య సదస్సు...!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఈనెల 26న ప్రకృతి వైద్యం.. ఆరోగ్య సదస్సుఈనెల 26న ప్రకృతి వైద్యం ఆరోగ్య సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రం నిర్వాహకులు సయ్యద్ ఇమామ్, చింత రెడ్డి. వీరారెడ్డి, ఎం నరసయ్య లు తెలిపారు. బుధవారం వారు పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ ప్రకృతి వైద్యాన్ని ప్రోత్సహించడానికి ఈ ఆరోగ్య సదస్సును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ సదస్సుకు ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు కవి జయరాజు, మోటివేటర్ దామోదర్ లతోపాటు ప్రముఖ ప్రకృతి డాక్టర్లు ఈ సదస్సు కు హాజరుకానున్నారని వారు వెల్లడించారు. అమీర్పేట మెట్రో స్టేషన్ సమీపంలోని వాసవి ఎంపీఎం గ్రాండ్ బిల్డింగ్ లో గల గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ కార్యాలయంలో ఈ సదస్సు ఉన్నట్లు వారు తెలిపారు. ఈ సదస్సుకు ఆరోగ్యాభిలాషులందరూ హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఏసిపి చంద్రశేఖర్కు ఘనంగా పౌర సన్మానం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బోనాల ఊరేగింపు ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణం లో జరిగేందుకు కృషి చేసిన పాతబస్తీ లోని అన్ని వర్గాల ప్రజలకు మరియు ఆలయ కమిటీలకు పేరుపేరునా ధన్యవాదాలు అని క్షత్రినాక డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సి. హెచ్.చంద్రశేఖర్ అన్నారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం అలియాబాద్ లోని చెత్రినాక ఏసిపి ఆఫీసులో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. పాతబస్తీలోని ఆషాడ మాస బోనాల మహోత్సవం ఊరేగింపు అంగరంగ వైభవంగా కొనసాగించడంలో పాత్ర వహించిన అన్ని వర్గాల, మతాల ప్రజలు సహకారం అందించి విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ ఒక సందేశం పంపుతూ, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని పాడిపంటలు సకాలంలో పండాలని ఈ సంవత్సరం వర్షాలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఏసీపీ ఛత్రినాక శ్రీ సిహెచ్ చంద్రశేఖర్ కు శాలువా, పూలమాల మరియు పుష్పగుచ్చాలతో తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ కోఆర్డినేటర్ శ్జి. వేణుగోపాల్, పాతబస్తి మునూరు కాపు సంఘం అధ్యక్షులు పి. శ్రావణ్ కుమార్,ఆరెకటిక సంఘం రాష్ట్ర శాఖ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి. సూర్య, పాతబస్తీ గౌలిపుర నివాసి సోమ విజయ్ పోతరాజు,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పవన్ రెడ్డి, పాతబస్తీ వివిధ ఆలయ కమిటీ ప్రతినిధులు పట్నం రాజేష్, పొట్టేలు శ్రీకాంత్ యాదవ్, ఆంజనేయ చారి, ఎం.గన్శామ్, సందీప్ తదితరులు శాలువా, పూలమాల, పుష్పగుచ్చారు తో ఏసిపిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఛత్రినాక పోలీస్ స్టేషన్ సీఐ ప్రసాద్ వర్మ, మొగల్పుర పోలీస్ స్టేషన్ సీఐ శ్రీనివాస్, శాలిబండ సిఐ మహేష్ గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కవి సురేష్కు సత్కారం...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : పినాకిని సంస్థ చే త్యాగరాయ గానసభ లో మిద్దె సురేష్ యువకవికి దాశరథి పురస్కారం ప్రధానం చేశారు.కవితలు వ్యాసాలు రాస్తూ కవినవేమ్మళ్లనాల్లో పాల్గొంటూ సురేష్ మంచి కవిగా గుర్తింపు తెచ్చుకుంటున్నాడు.

# వరద నీరు నిల్వకుండా, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సత్వర చర్యలు చేపట్టాలి

### -నగరంలోని వరద ముప్పు ప్రాంతాల్లో కమిషనర్ పర్యటన, అధికారులకు సూచనలు






హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ నగరంలో వర్షపు నీరు నిలుస్తూ తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్న ప్రాంతాలను గుర్తించి వెంటనే క్లియర్ చేయాలని
జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ గజరావు భూపాల్, జోనల్ కమిషనర్ (సెరిలింగంపల్లి జోన్) భోర?డే హేమంత్ సహదేవరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , సిబ్బందితో కలిసి సెరిలింగంపల్లి జోన్ లో క్షేత్ర పరిశీలన చేశారు. మెడికవర్ హాస్పిటల్ సమీపంలోని జూబ్లీ ఎన్‌క్లేవ్ కమాన్ వద్ద వరద నీటి డ్రైనేజీని కమిషనర్ పరిశీలించారు.

ఆ తర్వాత, శిల్పరామం ఎదురుగా ఉన్న తమ్మిడికుంట లేక్స్ ఔట్‌లెట్ పాయింట్‌ను సందర్శించారు.తదుపరి, హై-టెక్ సిటీలోని యశోద హాస్పిటల్ రోడ్డుపై స్మైలైన్ డెంటల్ వద్ద నీటి నిల్వ పాయింట్‌ను పరిశీలించారు.స్మైలైన్ డెంటల్ హాస్పిటల్ వద్ద యశోద రోడ్డుపై తుఫాను నీటి డ్రెన్ నిర్మించాలని, తమ్మిడికుంట సరస్సు వద్ద హైడ్రా చేత పడవేయబడిన వ్యర్థాలను తొలగించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.వర్షం పడినప్పుడు వరదతో పాటు పెద్దమొత్తంలో చేరుతున్న సిల్ట్ ను వెనువెంటనే తొలగించాలని అధికారులు ఆదేశించారు.అనునిత్యం అప్రమత్తంగా ఉండి వరద నివారణతో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

## కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రవీందర్ యాదవ్

### జన్మదినం సందర్భంగా కేటీఆర్ దంపతుల ఫోటో ఫ్రేమ్ అందజేత



చందానగర్,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో శేరిలింగంపల్లి యువనేత రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. నందినగర్ లోని ఆయన నివాసం లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ మంత్రి కేటీఆర్ 49వ జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా కలిసి విష్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ దంపతుల ఫోటో ఫ్రేమ్ ను అందజేశారు. కేటీఆర్, ఆయన భార్య శైలిమతో కూడిన గీచిన చిత్ర పటాన్ని చూసి కేటీఆర్ హర్షం వ్యక్తం చేశారు. రవీందర్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం యువనేత రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. కేటీఆర్ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగిందని, విశ్వనగరం గా మార్చారని కొనియాడారు. పేదల కోసం గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంతో అండగా నిలిచారాని గుర్తు చేశారు. తన జన్మదినం సందర్భంగా ఖర్చులు పెట్టకుండా.. గిఫ్ట్ లు తనకు ఇవ్వొదని, అదే డబ్బులతో పేదలకు సహాయం చేయాలి అని పార్టీ నేతలకు సూచించారని తెలిపారు. తాను సైతం గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో పాల్గొని అందరికి ఆదర్శంగా నిలిచారాని చెప్పారు. పార్టీ నేతలు సైతం పేదలకు సహాయం చేస్తూ అండగా నిలవాలని రవీందర్ యాదవ్ సూచించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని, పేదలకు తమ వంతు సహాయ సహకారం అందించాలని కోరారు. రానుంది భారాస ప్రభుత్వమేనని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## వనస్థలిపురం ఫుడ్ పాయిజన్ బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి

### బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః గత రెండు రోజుల క్రితం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఆర్.టి.సి కాలనీలో బోనాల పండగ సందర్భంగా తెచుకున్న మాంసం తిని ఫుడ్ పాయిజన్‌కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను బుధవారం ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది మందిలో ఒకరు అయిన శ్రీనివాస్ మృతి చెందడం బాదాకరం అని విచారం వ్యక్తం చేశారు. బోనాల పండుగ సమయంలో తెచ్చుకున్న మాంసం, చికెన్, బోటిని ఫ్రిడ్జిలో పెట్టి మరుసటి రోజు మాంసం తిన్న తరువాత వాంతులు, విరేచనాలతో ఆసుపత్రి నందు చేరిక కావడం జరిగిందని, దానిలో భాగంగా ప్రస్తుతం ఏడు మంది ఆరోగ్యం నిలకడగా ఉండి కోలుకుంటున్నారని, మరో ఇద్దరి పరిస్థితి రెండు మూడు రోజుల్లో మెరుగుపడుతుందని వైద్యులు వెల్లడించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అందరు త్వరగా కోలుకోవాలని, ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు. ఈ విషయంలో వైద్య, ఆరోగ్య డి.ఎం. హెచ్. ఓ తో ఫోన్‌లో మాట్లాడి బాధితులకు తగు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు





హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్ లో అభివృద్ధి పనులకు ఎన్ని నిధులైన తీ న ు క ు వ స్తా న ని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని హయత్ నగర్ వినాయక నగర్ కాలనీలో నెల రోజుల కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పునరుద్ధరణ పనులకు రోడ్డు తవ్వడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని, బోనాల పండుగ సందర్భంగా షార్ట్ టెండర్ తో సుమారు రూ. 14 లక్షలతో కూడిన సిసి రోడ్డు అభివృద్ధి పనులను జోనల్ కమిషనర్ సహకారంతో మంజూరు చేయించారు. సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వినాయక నగర్ పోచమ్మ గుడి సమీపంలో రోడ్డు ధ్వంసం కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పార్టీని దృష్టికి తీసుకెళ్లిన ట్లు తెలిపారు. మేరకు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### నేడు జీటీఎస్ ఆలయంలో కాలసర్ప దోషనివారణ పూజలు, హోమం

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని జీటీఎస్ కాలనీలో ఉన్న శ్రీ వీరాంజనేయ భవానీ శంకర అయ్యప్పస్వామి సాయిబాబా దేవస్థానంలో ఈనెల 24 న (గురువారం) కాలసర్ప దోషనివారణ పూజ, కాలసర్ప శాంతి హోమము నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుమ్మడిదళ్ల సుధాకర్ తెలిపారు. ఉదయం 8:30 గంటల నుండి జరిగే ఈ పూజల్లో భక్తుల చేత రాహుకేతు గ్రహ పూజ జరిపించ బడుతుందని ఆయన వివరించారు. అందువల్ల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భగవత్ కృపకు పాత్రులు కావాలని ఈవో సుధాకర్ కోరారు.



### పుష్పాలంకరణతో శివయ్యకు ముస్తాబు

వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్ మెయిన్ రోడ్ లోని శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో ఉన్న శివాలయంలో బుధ వారం ప్రత్యేక పూజ సందర్భంగా ముస్తాబైన శివయ్య.

## ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. వాయ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వ ర్యంలో బుధవారం ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. బోరబండ కూడలి వరకు ర్యాలీగా వచ్చిన విద్యార్థి సంఘం నేతలు అక్కడ దహన కార్యక్రమం నిర్వహించి ఎస్ఎఫ్ఐ జిందాబాద్ అంటు నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యా సంస్థల్లో నెలకొన్న అధిక ఫీజు దోపిడి విదానాన్ని వెంటనే అరికట్టాలి అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో పరిమనెంట్ టీచర్ల ఖాళీలను భర్తి చేయడంతో పాటు పిల్లలు ఎదుర్కుంటున్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలకు పరిష్కారం లభించేంత వరకు మా పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జూబ్లీహిల్స్ ప్రధాన కార్యదర్శి సునిల్ పవార్, డీవైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి క్రిష్ణ , వెంకట్, మనోజ్, జగదీష్ , సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి డిగ్రీ కళాశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ మనుచౌదరి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నేరేడ్ మెట్ వాజ్ పేయినగర్ లోనిమల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బుధవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి సందర్శిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులను కలిసి కళాశాలలో నెలకున్న సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బండిరాజు మాట్లాడుతూ.. మౌలిక వసతులైన తరగతి గదులు, శౌచాలయాలు, లేబరేట రీలు, కంప్యూటర్లు, మంచినీటి సరఫరా, భవన నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపు వంటి సమస్యలను కలెక్టర్ కు వివరించారు. దీనికి వెంటనే స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూకళాశాలలో అవసరమైన మౌలిక వసతుల కేటాయింపుకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే విద్యా ర్థుల ఆశయాలు, ఆకాంక్షలను అడిగి తెలుసుకొని, వారి భవి ష్యత్ దృష్ట్యా కెరీర్ కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ రాధికాగుప్తా, కళాశాల అధ్యాపకులు,కార్యా లయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# మగవారిలోనూ వంధ్యత్వంపై అవగాహన పెరగాలి

- అందుబాటులోకి ఫెర్టీ 9 ఏ ఐ ఆధారిత పురుష సంతానోత్పత్తి పరీక్ష
- రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ తొలి ఏ ఐ వీర్యఅనలైజర్ ను ప్రవేశపెట్టిన సంస్థగా గుర్తింపు
- వేగవంతమైన, మరింత ఖచ్చితమైన ఫలితాల కోసం కీలక ముందడుగు
- జులై 25న ప్రపంచ ఐవిఎఫ్ దినోత్సవం
- ఫెర్టీ 9 మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి బుడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మగవారిలోనూ వంధ్యత్వం పై అవగాహన పెరగాలని, ఫెర్టీ 9 మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి సి బుడి అన్నారు. ప్రస్తుత రోజుల్లో పురుష వంధ్యత్వం పెరుగుతున్నప్పటికీ, అది తక్కువగా గుర్తించబడిన సమస్యగానే ఉందన్నారు. ప్రారంభ దశలోనే సరైన రోగ నిర్ధారణ, ప్రతి జంట సంతానోత్పత్తి ప్రయాణాన్ని మారుస్తుందని చెప్పారు. జూలై 25న ప్రపంచ ఐ వీ ఎఫ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, పురుష సంతానోత్పత్తిపై అవగాహన పెంచే దిశగా ఫెర్టీ 9 సికింద్రాబాద్ లోని కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందుకు సంబందించిన లోగోలను డాక్టర్ జ్యోతి, ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్ సీఈవో, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినేష్ గాధియా బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. జంటలు, నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ వేడుక మొదటి అడుగు వేయడంలో ఇంకా వెనుకడుగేస్తున్న పురుషులను ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా ఫెర్టీ 9 మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ.. గ్లోబల్ స్టాండర్డ్ టెక్నాలజీకి అనుగుణంగా అత్యాధునిక సదుపాయాలతో ఫెర్టీ ఇప్పుడు ఖచ్చితమైన ఫెర్టిలిటీ కేర్ కొత్త ప్రమాణాలను స్థాపిస్తోందన్నారు. పురుషుల ఫెర్టిలిటీ టెస్టింగ్ ను సాధారణ ఆరోగ్య పరీక్షల మాదిరిగానే వేగవంతంగా, సమర్థవంతంగా, సంకోచం లేనిదిగా మార్చాలనే తమ ప్రయత్నం అన్నారు. ఎందుకంటే సంతానోత్పత్తి బాధ్యత మహిళలది మాత్రమే కాదని, ఇద్దరి భాగస్వామ్య బాధ్యతగా గుర్తించాలని అభిప్రాయపడ్డారు. ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్ సీఈవో, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినేష్ గాధియా మాట్లాడుతూ.. ఫెర్టీ 9లో తాము ఐ వీ ఎఫ్ విజయాన్ని మెరుగుపరచడంలో నాణ్యత పట్ల రాజీ పడకూడదని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పిండం అభివృద్ధిలో మగ గామెట్ (వీర్యకణాల) పాత్ర దాదాపు 50 శాతం ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయని, అందువల్ల ఖచ్చితమైన స్పెర్మ్ అంచనా ఎంతో కీలకం అన్నారు. సంప్రదాయ వీర్య పరీక్షలకు ఉన్న పరిమితులను దృష్టిలో ఉంచుకుని తాము ఆధునిక ఏ ఐ ఆధారిత సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టామని చెప్పారు. ఈ సిస్టమ్ వేగవంతమైన, అధిక ఖచ్చితత గల విశ్లేషణను అందించి, ఉత్తమమైన స్పెర్మ్ ఎంపికను సాధ్యం చేస్తుంది. తద్వారా ఆరోగ్యకరమైన పిండాలు ఏర్పడి, గర్భధారణ విజయాలు మెరుగవుతాయి. దీని ఫలితంగా, జంటలు తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో, తల్లిదండ్రులయ్యే ప్రయాణాన్ని మరింత సులభతరం చేసుకోవచ్చన్నారు..ఐక్యరాజ్యసమితి జనాభా నిధి తాజా గణాంకాల ప్రకారం, భారతదేశ సగటు సంతానోత్పత్తి రేటు 1.9కి పడిపోవడం భర్తీ స్థాయైన 2.1 కంటే తక్కువగా ఉండటం గమనార్హం. ఆంధ్రప్రదేశ్ (1.7, తెలంగాణ (1.8)లో ఈ రేట్లు మరింత తక్కువగా ఉండటం, సమకాలీన వంధ్యత్వ జోక్యాల అవసరాన్ని తెలియచేస్తోంది. ఈ నేపథ్యంలో, ఫెర్టీ ఫెర్టిలిటీ సెంటర్ అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత సీమెన్ ఎనలైజర్ను ప్రవేశపెట్టి, రెండు రాష్ట్రాల్లో ఈ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకువచ్చిన మొదటి బ్రాండ్ గా నిలిచింది. ఈ అధునాతన విశ్లేషణల ద్వారా ఐ.వి.ఎఫ్ చికిత్సలలో ఉత్తమ నాణ్యత గల వీర్యాన్ని ఎంచుకోవడం సులభతరం అవుతుంది. ఫలితంగా, పిండం (ఎంబ్రియో) నాణ్యత మెరుగుపడి గర్భస్రావం జరిగే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. ఈ పరిణామం సంతానలేమితో బాధపడుతున్న దంపతులు చికిత్స వైపు మరింత త్వరగా పూర్తి విశ్వాసంతో అడుగులు వేయడానికి సహాయపడుతుంది.

# ధర్మస్థలపై ప్రభుత్వం స్పందించాలి...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కర్ణాటక రాష్ట్రంలో పవిత్ర ఆధ్యాత్మిక కేంద్రంగా భావించే ధర్మస్థల లో 300 పైన ఆడపిల్లల ,మహిళల మీద హత్యలు ,అత్యాచారాలు జరిపి పూడ్చిపెట్టిన విషయం బహిర్గతమై వారం రోజులు కావస్తున్నా, ఆలయ ధర్మకర్త, యాజమాన్యం మీద ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, పైగా బెంగళూరు సిటీ సివిల్ కోర్టు శ్రీ క్షేత్రం ధర్మాధికారి వీరేంద్ర హెగ్డే కుమారుడు హర్షవర్ధన్ హెగ్డే మీద ఎలాంటి వార్తలు ప్రచురించవద్దని ఆదేశించడం వంటి చర్యలు దీని వెనకాల బలమైన శక్తులు ఉండి ఉంటాయన్న అనుమానాలకు తావు ఇస్తున్నది. దేశవ్యాప్తంగా మహిళలపై ,బాలికలపై పెరుగుతున్న అత్యాచారాలు హత్యల నేపథ్యంలో నేరస్తులు ధైర్యంగా మమ్మల్ని ఎవరూ ఏం చేయలేరని బాహాటంగానే ప్రకటిస్తున్న పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. గతంలో యూపీలో, ఢిల్లీలోని నోయిడా ప్రాంతాల్లో ఇటువంటి సామూహిక హత్యల ఖననాల ఉదంతాలు బహిర్గతమైనవి .ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలుగా భావించే మఠాలు ,ఆశ్రమాలు ఆలయాలలో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాల పట్ల ప్రజలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యవర్గం ఈ విషయాల పట్ల తీవ్ర ఆందోళనను వ్యక్త పరుస్తూ, ధర్మస్థల లో సామూహిక ఖననాల విషయంలో సిట్టింగ్ జడ్జి చేత నిష్పాక్షిక విచారణ జరిపించి నేరస్తులను కఠినంగా శిక్షించాలి, బాధితులకు, గతంలో ఫిర్యాదు చేసిన వారికి, ఈ విషయాన్ని వెలుగులోకి తెచ్చిన వారికి రక్షణ కల్పించాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి .అనసూయ, అందె మంగ కోరారు.

# బీసీ కమిషన్‌కు వివరించిన బిజెపి నేతలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :రాష్ట్రంలోని గురుకులాల పనితీరు, అధికారుల పనితీరు, వసతులు లేక విద్యార్థులు పడుతున్న కష్టాలను బీసీ కమిషన్ సభ్యులకు ఓబీసీ మోర్చా నేతలు బుధవారం వివరించారు. ఈ మేరకు ఓబీసీ మోర్చా తెలంగాణ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్, జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు, కార్యదర్శి జక్కిలి రాజు, అధికార ప్రతినిధి రాజు ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ నిరంజన్ , సభ్యులు సురేందర్ రాపోలు జయప్రకాష్ బాల లక్ష్మి లకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గురుకులాలలో సమస్యల పైన వీలైనంత త్వరగా దర్యాప్తు జరిపి పరిష్కరించాలని కోరారు

# బోన్ క్యాన్సర్ చికిత్సపై విజయం సాధించిన వారిని సత్కరించిన, అపోలో క్యాన్సర్ సెంటర్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: సార్కోమా అవగాహన మాసాన్ని పురస్కరించుకొని, హైదరాబాద్ అపోలో క్యాన్సర్ సెంటర్స్ లో బుధవారం బోన్ క్యాన్సర్ ను జయించిన రోగులను వారి ధైర్యం, పట్టుదల మానసిక బలానికి గుర్తింపుగా వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అపోలో క్యాన్సర్ సెంటర్ డైరెక్టర్ డా. పి. విజయ్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ, ఇది ఎముకలు సాఫ్ట్ టిష్యూలో ఏర్పడే అరుదైన క్యాన్సర్ అయిన సార్కోమా వ్యాధి అని దీని గురించి ప్రజల్లో అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకొని ప్రారంభ దశలో గుర్తించినట్లయితే వాటిని సమర్థవంతంగా నయం చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ ఆంకాలజిస్టు డా. రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ,బోన్ క్యాన్సర్ చికిత్సలు క్లిష్టమైనవే కాక శారీరకంగా చాలా కష్టం.అయినా, ఈ వ్యాధిని ఎదుర్కొని గెలిచిన వారు అసాధారణమైన సంకల్పాన్ని ప్రదర్శించారు. వీరి కథలు, ఇలాంటి పరిస్థితిలో ఉన్న ఇతరులకు ఆశను నూరిస్తాయి" అన్నారు. ఈ సందర్భంగా చికిత్స పొందిన 19 ఏళ్ల యువతి తన అనుభవాన్ని పంచుకుంటూ "చికిత్సల ప్రయాణం బాధతో నిండినదైనా, ఇప్పుడు నేను బలంగా నిలబడ్డాను. నాకు మద్దతుగా నిలిచిన వైద్యులు, శ్రేయోభిలాషులకు " భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపింది.

ఈ కార్యక్రమానికి ప్రముఖ ఆంకాలజిస్టులు, ఆర్థోపెడిక్ సర్జన్లు, వైద్య నిపుణులు, డా. నిఖిల్ సురేశ్ (డైరెక్టర్ మెడికల్ ఆంకాలజీ), డా. కె. జె. రెడ్డి, డా. సుబ్బారెడ్డి, డా. అజేష్ రాజేశ్ సక్సేనా, డా. రాము దాములూరి, డా. శ్రీనాథ్ భారద్వాజ్ పాల్గొన్నారు. పలువురు ప్రముఖులు హాజరై క్యాన్సర్ నుంచి బయటపడిన వారిని "ఆశకు, ధైర్యానికి ప్రతీకలు"గా ప్రశంసించారు.




ఈ కార్యక్రమంలో బోన్ క్యాన్సర్ యొక్క ప్రారంభ లక్షణాలు, సమయానికి గుర్తింపు, ఆధునిక శస్త్రచికిత్సలు, అవయవ సంరక్షణ, పునరావాసం వంటి అంశాలపై అవగాహన సదస్సు కూడా నిర్వహించబడింది. అనంతరం బోన్ క్యాన్సర్ ను జయించిన వారికి మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేసి, సాంస్కృతిక ప్రదర్శనతో కార్యక్రమాన్ని ముగించారు. తెలంగాణ ప్రాంత అపోలో హాస్పిటల్స్ సీఈఓ తేజేశ్వి రావు వీరపల్లి మాట్లాడుతూ,"ఇలాంటి కార్యక్రమాలు సాధారణంగా లైట్లోకి రాని బోన్ క్యాన్సర్లై ప్రజల దృష్టిని ఆకర్షించడంలో సహాయపడతాయి. ప్రత్యేకించి హై రిస్క్ గ్రూప్లో ఇది ముందుగానే గుర్తించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి" అన్నారు.

# డీసీ జకియా సుల్తానాతో అఖిలపక్ష నేతల మర్యాద పూర్వక కలియక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : జీహెచ్ ఎంసీ మల్కాజిగిరి సర్కిల్ నూతన ఉప కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన జకియా సుల్తానాను బుధవారం అఖిల పక్ష పార్టీల నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మల్కాజిగిరి అసెంబ్లీ కో ఆర్డినేటర్లు వగ్గు చంద్రశేఖర్ రావు, కరణం గోపి, కాం గ్రెస్ నాయకులు జీడి నవీన్ గౌడ్, బిజెపి నాయ కులు ప్రియతమ్ రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు జినికుంట్ల రమేష్ గౌడ్, బిఆ రిఎస్ నాయకులు ఉస్మాన్, వంశీ ముదిరా జ్, హేమంత్ పటేల్, సీపీఐ నాయకులు యాదగిరిగౌడ్, కాసర్ల నాగరాజు, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు విష్ణువర్ధన్, బీఎస్పీ నాయ కులు గౌతమ్, బీసీ నాయకులు పిట్టల భాస్క ర్ తదితరులు పాల్గొన్నారు

# రీజెన్సీ కాలేజీలో 'బోనాల జాతర - తెలంగాణ ఫుడ్ ఫెస్ట్'

## - ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌తో ఫ్రెషర్స్‌కు స్వాగతం



హైదరాబాద్,మేజర్ న్యూస్: ఆతిథ్య విద్యలో పేరుగాంచిన రీజెన్సీ కాలేజ్ ఆఫ్ కలినరీ ఆర్ట్స్ %d% హోటల్ మేనేజ్‌మెంట్ ఖైరతాబాద్ లో ఈరోజు 'బోనాల జాతర – తెలంగాణ ఫుడ్ ఫెస్ట్' ఘనంగా నిర్వహించింది. తెలంగాణ ఆహారం, అలంకరణ, ప్రదర్శనలతో సంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచింది. ఈ సందర్భంగా బీహెచ్ఎంసీటీ, బీసీటీసీఏ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ డేనియల్ రాజ్ బీ, హేమంత్, దీప్తి నాయకత్వంలో సమయ నిర్వహణ, సృజనాత్మకత, సమస్యల పరిష్కారం, విభేదాల నివారణ వంటి నైపుణ్యాలపై సెషన్స్ జరిగాయి. ఈ బోనాల జాతరతో క్యాంపస్ అంతా సందడిగా మారింది. బంతిపూలు, గడప ముగ్గులు, వేప ఆకులతో అలంకరణ, పోచ్చమ్మ గుడి ప్రతిరూపంతో పల్లె పండుగను తలపించింది. తెలంగాణ జానపద గాయకుడు నర్సింగ్ నర్సింగ రావు భక్తి గీతాలతో అలరించారు. పుతరాజు, ఎల్లమ్మ తల్లి వేషధారణలో విద్యార్థులు అతిథులకు స్వాగతం పలికారు.



ఈ ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అంశం తెలంగాణ సంప్రదాయ వంటకాలు. అలూ బజ్జి, గారెలు, బోటీ ఫ్రై లైవ్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. కొబ్బరి పులావు, తలకాయ కూర వంటి వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పదహారు రకాల చట్నీలు, పరమాన్నం, లడ్డు వంటి తీపి వంటకాలు సంప్రదాయ తెలంగాణ వంటకాల మాధుర్యాన్ని రుచి చూపించాయి. పండుగ వాతావరణాన్ని మరింత రంగరించిన అంశం గోరింటాకు (మెహందీ) కౌంటర్. చెఫ్ రిజ్వాన్ ఖాదర్, చెఫ్ సతీష్ కుమార్, చెఫ్ ప్రశాంత్, చెఫ్ పవన్, చెఫ్ ఆసిఫ్ సయ్యద్ లాంటి ప్రముఖులు ఈ ఫెస్ట్‌ను సందర్శించారు. విద్యార్థుల వంట నైపుణ్యం, ప్రదర్శనలను ప్రశంసించారు.

# ఆహ్లాదకర వాతావరణం కోసం పార్కుల అభివృద్ధి

**-మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**





అమీర్ పేట,మేజర్ న్యూస్: సనత్ నగర్ డివిజనులోని ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందించడం కోసం స్థానికంగా పార్కులను అభివృద్ధి చేశామని మాజీ మంత్రి, సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు.అసెంబ్లీ అభివృద్ధి నిధుల నుంచి రూ.20 లక్షలు వెచ్చించి డివిజనులోని మూడు పార్కుల్లో పవర్ బోర్లను ఇటీవల ఏర్పాటు చేయించామని తెలిపారు.బుధవారం వాటిని ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్కుల అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నగరంలోనే అత్యధిక పార్కులు ఉన్న డివిజన్ సనత్ నగర్ అని పేర్కొన్నారు. అందుకే దానికి నగరవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పార్క్ లను అభివృద్ధి చేయడం ద్వారా కాలనీలలోని ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం లో గడిపే వెసులుబాటు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.స్థానిక ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తుల పై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్క్ లలో పాత్ వే ల నిర్మాణం, లైట్ ల ఏర్పాటు, ఓపెన్ జిమ్ ల ఏర్పాటు వంటివి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. పార్క్ లలో మొక్కల పెంపకానికి అవసరమైన నీటి కోసమే నూతనంగా బోర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు.స్థానికంగా ఉండే ప్రజలు అధికారులకు పార్క్ ల అభివృద్ధి, నిర్వహణ, పరిశుభ్రత విషయంలో సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా పలువురు స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, జిహెచ్ఎంసీ డీసీ జయంత్, ఈఈ వెంకటేశ్వరరావు,వాటర్ వర్క్స్ జీఎం ప్రభాకర్ రావు,హార్టికల్చర్ అధికారి జ్యోత్స్న, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్,ఖలీల్,ప్రవీణ్ రెడ్డి,రాజేష్ ముదిరాజ్,కొలన్ భూపాల్ రెడ్డి, కరీం లాలా, సమి ఉల్లా తదితరులున్నారు.

# ఎమ్మెల్యే ఆఫీస్‌తో హరిబాబుకు ఎలాంటి సంబంధం లేదు



**- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**

కొంపల్లి, మేజర్‌న్యూస్ః చింతల్ లోని తన కార్యాలయంలో విధులు నిర్వహించిన బొమ్మిడిశెట్టి హరిబాబును గతంలోనే విధుల నుండి తొలగించడం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బొమ్మిడిశెట్టి హరిబాబు అనే వ్యక్తి గత కొన్నేళ్లుగా చింతల్ (కుత్బుల్లాపూర్ )లోని తన కార్యాలయంలో సిబ్బందిగా పనిచేయడం జరిగిందని, అయితే నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారుల నుంచి సంక్షేమ పథకాల విషయంలో హరిబాబు డబ్బులు తీసుకుంటున్నట్టు గత రెండు సంవత్సరాల క్రితమే అవినీతి ఆరోపణలు తన దృష్టికి వచ్చాయని, దీంతో ఏడాదిన్నర క్రితమే హరిబాబు అనే వ్యక్తిని విధుల నుంచి తప్పించడం జరిగిందని ఎమ్మెల్యే వివేకానంద్ తెలిపారు. అంతేకాక తన చేతిలో మోసపోయిన బాధితులకు అండగా నిలిచేందుకు హరిబాబుపై కేసును నమోదు చేయాలని తానే స్వయంగా జీడిమెట్ల పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందని, కావున ఏడాదిన్నర క్రితం మావద్ద విధుల నుంచి తొలగించబడిన హరిబాబు అనే వ్యక్తితో తనకు గానీ, తమ కార్యాలయానికి గానీ ఎటువంటి సంబంధం లేదని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పేర్కొన్నారు.

**వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో**

# విద్యా సంస్థల బంద్




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : బుధవారం వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిచిన విద్య సంస్థల బంద్ సందర్భంగా జూబ్లీహిల్స్‌లో ఉన్న అన్ని ప్రైవేట్, ప్రభుత్వ విద్యా సంస్థలు బంద్ చేయడం జరిగింది. ఆదే విదంగా బోరబండ బస్టాప్ దగ్గర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్‌జోన్ సెక్రటరీ సునీల్, కార్యకర్తలు, మనోజ్, వెంకట్ జగదీష్, డివైఎఫ్ఐ నాయకులు కృష పాల్గొన్నారు. ఈ బంద్‌కి సహకరించిన అన్ని విద్య సంస్థలకు ఎస్ఎఫ్ఐ పక్షాన ధన్యవాదములు తెలియజేశారు.




# చోరీకి గురైన 2కోట్ల విలువైన 827 మొబైల్ ఫోన్ల రికవరీ...

**బాధితులకు అందజేసిన సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు**





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనం అయిన, పోగొట్టుకున్న 827 ఫోన్లు బుధవారం బాధితులకు అప్పగించారు. చోరీకి గురైన మొబైల్స్ రికవరీ చేయడంలో సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రికార్డు సృష్టించారు.మాదాపూర్ సీసీఎస్ %-% 180, బాలానగర్ సీసీఎస్ %-% 174, మేడ్చల్ సీసీఎస్ %-% 176, రాజేంద్రనగర్ సీసీఎస్ %-% 153, శంషాబాద్ సీసీఎస్ %-% 144 ఫోన్లు కేవలం 45 రోజుల్లో కోట్ల విలువైన స్మార్ట్ ఫోన్లను రికవరీ చేశారు. దాదాపు 50 మంది సైబర్ క్రైం పోలీసులు శ్రమించి చోరీకి గురైన సెల్ ఫోన్లు , పోగొట్టుకున్న సెల్?ఫోన్లను రికవరీ చేశారు.సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా సెల్ ఫోన్లు చోరీ, మిస్సింగ్ అయిన సెల్ ఫోన్లను కనిపెట్టి రికవరీ చేశారు. ఒక నెలలో రూ. 2కోట్ల విలువైన 827 స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సైబరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ ఎ. ముత్యం రెడ్డి వాటిని ప్రదర్శించారు. అనంతరం పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసిన సెల్ ఫోన్ యజమానులకు అప్పగించారు. సైబర్ క్రైం డీసీసీ ఎ. ముత్యం రెడ్డి మాట్లాడుతూ.. రోజురోజుకు సైబర్ క్రైం లు పెరిగిపోతున్నాయి. రద్దీ ప్రాంతాల్లో సెల్?ఫోన్ చోరీలు జరుగుతున్నాయి. సెల్ ఫోన్లు దొంగిలించి తక్కువ రేట్లకు అమ్ముతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఆన్ లైన్ పేమెంట్లు చేసే సమయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పోలీసుల డ్రెస్ వేసుకొని మోసాలకు పాల్పడుతున్న నకిలీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. దొంగ సొమ్ములను ఎవరు కొనవద్దు అవి కొన్నా, మీ దగ్గర ఉన్నా నేరమే అని అన్నారు. యూపీఐ పేమెంట్ చేసేటప్పుడు కూడా జాగ్రత్తగా వ్యవహరించాలని, చుట్టుపక్కల సీసీ కెమెరాలు ఉన్నాయా, లేదా ఎవరైనా గమనిస్తున్నారా అన్నది పరిశీలించాలని అన్నారు. అలాగే యాప్స్‌తో జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలు జరిగితే 1930 డయల్ చేయాలని డీసీపీ సూచించారు. ఈ ఆపరేషన్‌లో అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఏడీసీపీ రామ్ కుమార్, సీసీఎస్ ఏసీపీ కె. నాగేశ్వర్ రావు, మాదాపూర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ సంజీవ్, శంషాబాద్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ పవన్, బాలానగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, మేడ్చల్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ దాలినాయుడు, రాజేంద్రనగర్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ పి. రాజేష్, వారి ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు మరియు మొత్తం సీసీఎస్ బృందం అభినందనలు తెలిపారు.

# వన మహోత్సవంలో ప్రజలు భాగస్వాములు కావాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

గాజులరామారం మేజర్ న్యూస్ : పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ అని, వన మహోత్సవంలో ప్రజలు భాగస్వాములు కావాలని, చెట్ల శాతం పెరిగితే మనుషులకే కాకుండా జంతువులు పశువులకు కూడా జీవించడానికి అనుకూల వాతావరణం లభిస్తుందని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం 125 గాజులరామారం డివిజన్ ఆక్సిజన్ పార్క్ వద్ద రాష్ట్ర అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై చెట్లను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించినపుడే సమృద్ధిగా వర్షాలు, వాతావరణ సమతుల్యత ఉంటుందని, ప్రతీ ఒక్కరూ విధిగా చెట్లను నాటి సంరక్షించినట్లయితే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మణ్, సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, బీట్ ఆఫీసర్ ఎండి. అర్షద్, దూలపల్లి రేంజ్ సిబ్బంది, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, స్థానిక కాలనీల సంక్షేమ సంఘం నాయకులు విజయ్ రాంరెడ్డి, కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, రుద్ర అశోక్, ఇబ్రహీం ఖాన్, చిన్నా చౌదరి, రాములు గౌడ్, గోవర్ధన్ రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, సాజిద్, హమీద్, శివా నాయక్, ప్రసాద్, జునైద్, గౌస్, సాధు యాదవ్, సంధ్యా రెడ్డి, మామీ తదితరులు పాల్గొన్నారు.





సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# సమతుల్యతతో కూడిన అభ్యాసం లక్ష్యం

- విద్య, క్రీడలు, కళలకు సమ ప్రాధాన్యం
- వైట్ నాయిస్ అకాడమీ సీఈఓ వినాయక రావు



Students with Mr. Vinayak Rao, CEO of White Noise Academy; at Classroom of the White Noise

హైదరాబాద్, మేజర్ న్యూస్ : సమతుల్యతతో కూడిన అభ్యాసం తమ లక్ష్యమని వైట్ నాయిస్ అకాడమీ సీఈఓ వినాయక రావు తెలిపారు. ప్రత్యామ్నాయ విద్యలో చైతన్యం తీసుకురావడంలో వైట్ నాయిస్ అకాడమీ ముందుందన్నారు. విద్య, క్రీడలు, కళలు వంటి రంగాల్లో రాణించాలనుకునే విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమం ఇదన్నారు. కిండర్ గార్టెన్ నుంచి 12వ తరగతి వరకు ఈ కార్యక్రమం అందుబాటులో కలదన్నారు. ప్రతి విద్యార్థికి అనుకూలంగా ఉంటుందన్నారు. విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరుస్తూ ముందుకు తీసుకు వెళ్తుందన్నారు. వైట్ నాయిస్ అకాడమీ బ్యాడ్మింటన్ నుంచి బాక్సింగ్ వరకు, టైక్వాండో నుంచి టెన్నిస్ వరకు, జిమ్నాస్టిక్స్ నుంచి క్రికెట్ మరియు రాక్ క్లైంబింగ్ విద్యార్థులతో నిండి ఉందన్నారు. శారీరకంగా నైపుణ్యం పెంచుకుంటూ కళలు, సంగీతం పట్ల ఉన్న ఆసక్తికి కూడా పదును పెడుతున్నారని తెలిపారు. ఈ యువ ప్రతిభావంతులు అనేక రంగాల్లో మెరవనున్న కొత్త తరం ప్రతినిధులు అన్నారు. వీరికి విద్య భారంగా కాకుండా, విజయానికి మద్దతుగా నిలవాలన్నదే తమ లక్ష్యమన్నారు.

శరీరం, మనస్సు, జ్ఞానం మధ్య సమతుల్యతను వైట్ నాయిస్ అకాడమీ నమ్ముతుందన్నారు. ఏ రంగంలో అయినా విజయం సాధించాలంటే శారీరక క్రమశిక్షణ, భావోద్వేగ స్థిరత్వం, జ్ఞానభివృద్ధి సమనంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు వైట్ నాయిస్ అకాడమీ ప్రత్యేకంగా రూపొందించిన వ్యక్తిగత అధ్యయన ప్రణాళికలు, దశల వారీగా లక్ష్య నిర్ధారణ విధానాలు, కృత్రిమ మేధస్సు టూల్స్ సహాయంతో పాఠ్యాంశాన్ని సమర్థవంతంగా బోధించడం ఉంటుందన్నారు. విద్య, క్రీడలు, కళలు ఏదైనా కావచ్చు, విద్యార్థులు తమ అన్ని ఆసక్తులను రాజీ పడకుండా అనుసరించేందుకు మా కార్యక్రమాలు ప్రత్యేకంగా ఉంటాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతిభ చాటుతున్న మా పూర్వ విద్యార్థులను చూస్తే ఎంతో గర్వంగా ఉందన్నారు. నీనాద్ జావళి ఇటీవల ఐఐటీ కాన్పూర్‌లో ప్రవేశం పొందారని, తన గ్రేడ్ 8 గిటార్ సర్టిఫికేషన్ డిస్టింక్షన్‌తో పూర్తి చేశారని తెలిపారు. ఆర్య బజాజ్ గ్రేడ్ 8 డ్రమ్మర్ ప్రస్తుతం వాషింగ్టన్ స్టేట్ యూనివర్సిటీలో చదువుతున్నారన్నారని పేర్కొన్నారు. అత్యంత ప్రతిష్టాత్మక గిల్మన్ స్కాలర్‌షిప్ లభించిందన్నారు. గ్రేడ్ 8 పియానో సర్టిఫికేషన్ పూర్తి చేసిన తన్వి కురుంద్కర్, ఇప్పటికీ యూనివర్సిటీ ఆఫ్ ఇలినాయిస్, ఉర్బానా-



షాంపెయిన్‌లో కంప్యూటేషనల్ బయాలజీ చదువుతున్నారన్నారు.

వైట్ నాయిస్ అకాడమీ తమ విద్యా సేవలను మరింతగా అభివృద్ధి చేయడంలో భాగంగా యూకేకు చెందిన రాక్ స్కూల్ లిమిటెడ్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ అవార్డ్స్ సంస్థలతో అకాడమిక్, ప్రొఫెషనల్ భాగస్వామ్యాలు ఏర్పరుచుకుందన్నారు. టెక్నాలజీలో భవిష్యత్తును ఆశించే విద్యార్థుల కోసం అగ్రగామి ఐటీ సంస్థలతో ఇంటర్న్‌షిప్ అవకాశాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అల్టర్నేట్ స్కూలింగ్ మోడల్‌ను అనుసరించే విద్యార్థుల కోసం శిక్షణ, విద్య రెండూ సమాంతరంగా సాగేలా సమగ్ర విద్యా మౌలికాంశాలను రూపొందిస్తుమని తెలిపారు. .

టోర్నమెంట్ ఉన్నప్పుడు పాఠశాలలో వెనుకపడిపోతానేమోనని టెన్షన్ ఉండేది. కానీ ఇప్పుడు లేదు. షెడ్యూల్ ప్రకారం చదువుకుంటూ, బ్యాడ్మింటన్‌పై దృష్టి పెట్టగలుగుతున్నాను - ఆష్నా, 12 సంవత్సరాలు, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి

జిమ్నాస్టిక్స్ శిక్షణకు రోజూ గంటల తరబడి సమయం కావాలి. అయినా ఈ అకాడమీ వల్ల పాఠశాల మిస్సవడం లేదు. పైగా నా కళాత్మక అభివృద్ధికి అవకాశం కల్పిస్తుంది - అనికా, 9 సంవత్సరాలు, జిమ్నాస్ట్

రాక్ క్లైంబింగ్ కష్టం, ప్రతిరోజూ శరీరాన్నీ, మెదడునూ పరీక్షించేది. కానీ ఈ అకాడమీ సహాయంతో చదువులో ఒత్తిడి అంటూ లేదు. ు సారా, 12 సంవత్సరాలు, రాక్ క్లైంబర్ నేను టైక్వాండోలో బ్లాక్ బెల్ట్ పొందాను. సంగీతం, నృత్యం అంటే నాకు ఆసక్తి. ఇటీవల అమెరికా నుంచి ఇండియాకు వచ్చి వైట్ నాయిస్ అకాడమీలో చేరాను. ఇక్కడ చదువు, కళాత్మక ప్రయాణం సమాంతరంగా కొనసాగించగలుగుతున్నాను. ఏదో ఒకటి వదులుకోవాల్సిన అవసరం లేకుండా, అన్ని అభిరుచులను అనుసరించగలుగుతున్నాననే సంతృప్తి కలుగుతోంది - సమ్యుక్త, 16 సంవత్సరాలు, టైక్వాండో ప్రాక్టిషనర్, కళాకారిణి

# ఉత్తమ వార్త చిత్రాల పోటీలకు ఆహ్వానం

## తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :రాష్ట్రంలోని ప్రతిభావంతులైన ఫోటోజర్నలిస్టులను ప్రోత్సహించేందుకు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించే "బెస్ట్ న్యూస్ ఫోటో కాంటెస్ట్ - 2025" ఉత్తమ వార్త చిత్రాల పోటీలలో పాల్గొనడానికి ఆహ్వానిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం (టి.ఎస్.పి.జె.ఏ) అధ్యక్షులు అనుమళ్ల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కె. నరహరి లు తెలిపారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్, టి.ఎస్.పి.జె.ఏ రాష్ట్ర కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో న్యూస్ ఫోటోగ్రఫీ రంగానికి దోహదపడిన ఫోటోజర్నలిస్టులను ప్రశంసించడానికి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని గత మూడు దశాబ్దాలుగా రాష్ట్ర వ్యాప్తంగా ఉత్తమ వార్త చిత్రాల పోటీలను నిర్వహించి, ఉత్తమ ఫోటోజర్నలిస్టులను నగదు బహుమతి, ప్రశంశ పత్రం, జ్ఞాపికలతో సత్కరించుకుంటున్నామని, ఈ సంవత్సరం కూడా "బెస్ట్ న్యూస్ ఫోటో కాంటెస్ట్ - 2025" నిర్వహిస్తున్నామని, ఈ రాష్ట్ర వ్యాప్త బెస్ట్ న్యూస్ ఫోటో పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతి రూ. 10,000/-, ద్వితీయ బహుమతి రూ.7,000/- , త్రితీయ బహుమతి రూ. 5,000/- లతోపాటు రూ.2,000/- 10 కన్సోలేషన్ బహుమతులు మరియు ప్రశంశ పత్రాలు, జ్ఞాపికలను అందజేస్తామన్నారు. ఆసక్తి గల ఫోటోజర్నలిస్టులు ఈ పోటీలలో పాల్గొనడానికి మూడు 8%ఇ%12 సైజు కలర్ ఫోటోలు లేదా బ్లాక్ %d% వైట్ ఫోటోలను టి.ఎస్.పి.జె.ఏ రాష్ట్ర కార్యాలయం, టియుడబ్ల్యూజె బిల్డింగ్, దేశోద్ధారక భవన్, బషీర్ బాగ్, హైదరాబాద్ కు పంపగలరని కోరారు. ఆఖరు తేదీ 10, ఆగష్టు, 2025 అని, వచ్చిన ఎంట్రీ లతో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ఆగష్టు 19న హైదరాబాద్ లో ఉత్తమ వార్త ఛాయాచిత్రాల ప్రదర్శన ఉంటుందని వారు వెల్లడించారు.

# మహాత్ములు పుట్టాలి- సీవీవీ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : పరాశర అకాడమీ అఫ్ ఆస్ట్రో సైన్సెస్ హబ్సిగూడ ఆధ్వర్యంలో సనాతన ధర్మం జ్యోతిష్యం - పుస్తకావిష్కరణ కార్యక్రమం త్యాగరాయ గానసభలో జరిగింది డా. నాగులపల్లి మహేష్ చందర్ భరద్వాజ్ ఈ పుస్తకాన్ని రాశారు.ఇది 23వ గ్రంథం రచయితది కావడం విశేషం!బంగారయ్య శర్మ సంతోష్ కుమార్ శాస్త్రి శంకరమంచి

ప్రపంచమంతా జ్యోతిష్యం వున్నా దోష నివారణలు చెప్పేది మన జ్యోతిష్యం మాత్రమేననిసీవీవీ సుబ్రహ్మణ్యం అన్నారు.పెళ్లే కాకుండా గర్భాధారణ కూ మూహూర్తం ఉండాలని అప్పుడే మహాత్ములు పుడతారని అన్నారు.సుమెరియన్లు కు చెందిన ఓ తెగ ఇటీవల ఇరాన్ లో బైటపడిందని సీవీవీ అన్నారు.మన ఆధ్యాత్మికత సంప్రదాయాలు మహాత్ములు పుట్టెందుకు ప్రేరకాలని అన్నారు.వివాహం కావాలి కానీ సంతానం వద్దనడం- సరికాదని సీవీవీఅన్నారు.మహాత్ముల జననం అవసరమని అన్నారు.దార్మిక వరుడు దార్మిక వధువు నేడు అవసరమని సీవీవీఅన్నారు.సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# సుశీలారాణి పటేల్ జీవితం వ్యక్తిత్వం గొప్పది!-కేబీలాల్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సుశీలారాణి పటేల్ స్ఫూర్తి వంతమైన జీవితాన్ని గడిపారని, ఆమె ఆదర్శ జీవితం గొప్పదని సమాజసేవకుడు కేబీలాల్ పేర్కొన్నారు. హిందీసినిమాలో హీరోయిన్ ,మెజీషియన్,అడ్వకేట్ ,ఆధ్యాత్మికవేత్త.సోషల్ వర్కర్..ఇలా పలురంగాల్లో ఆమె ప్రతిభ చూపారని తెలిపారు..సుశీలారాణిపటేల్ (ముంబాయి, 20అక్టోబర్1918- 24జూలై 2014). ఈమె భర్త బాబూరావు పటేల్(మదర్ ఇండియా మంత్లీ వ్యవస్థాపకులు, ఎడిటర్‌గా పనిచేసారు, 1904-1987).63యేళ్ళ వయస్సులో ఎల్ఎల్ఎం చదవి సుశీలారాణి పటేల్ తన ప్రతిభ చాటుకున్నారని కేబీలాల్ పేర్కొన్నారు.సమాజసేవకు, సామాజిక స్పృహకు , నిర్భీతికి, సత్యనిష్టకు సుశీలారాణి పటేల్ నిదర్శనమని కేబీలాల్ పేర్కొన్నారు.ఆమె జీవితం ఈ అవనికే గర్వకారణమని అన్నారు. జీవితాంతం వీరి కుటుంబంతో తనకు అనుబంధం వుందని, సుశీలారాణి పటేల్ చనిపోయేరోజున కూడా తనకు ఫోన్ చేసి పలకరించడం విశేషమని కేబీలాల్ పేర్కొన్నారు. బాబురావు పటేల్,సుశీలరాణిపటేల్ దంపతుల జీవితం నేటితరానికి ఆదర్శమని ,అందుకే వారి ప్రతిబను తాను ప్రచారం చేస్తున్నట్లు కేబీలాల్ పేర్కొన్నారు. వీరి జీవితం,వ్యక్తిత్వాన్ని నేటి తరానికి తెల్పేందుకు తాను నిరంతరం కృషిచేస్తున్నట్లు కేబీలాల్ పేర్కొన్నారు.నగరంలోని స్థానిక గ్రంథాలయంలో మదర్ ఇండియ మంత్లీ తనకు పరిచయం అయ్యిందని, అప్పటినుండి ఈ దంపతులకు తాను వందల సంఖ్యలో ఉత్తరాలు రాసి సమాధానాలు పొందడం ఓ హాబీగా ఉండేదని కేబీ లాల్ ఓ పత్రికాప్రకటనలో కోరారు. ముంబాయికి కూడా వెళ్ళి ఈ దంపతులతో ప్రత్యక్ష అనుబంధాన్ని తాను ఏర్పర్చుకున్నట్లు తెలిపారు. మదర్ఇండియా పత్రిక వ్యాప్తికి ఎడిటర్ బాబురావు పటేల్‌తో కలిసి తాను ఉపసంపాదకురాలుగా బాధ్యతలు నిర్వహించి ప్రగతిశీల భావాలను, దేశభక్తిని సమజానికి అందించడంలో సుశీలారాణి పటేల్ విశేష కృషచేసారని సమాజసేవకుడు కేబీలాల్ పేర్కొన్నారు. సుశీలారాణి పటేల్ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె సామాజిక సేవలను, జీవితాన్ని తాను ప్రచారం చేస్తున్నట్లు ,సేవాకార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కేబీలాల్ తెలిపారు.

# అమ్మవారికి బీరువా బహుకరణ...!



ముషీరాబాద్ ,మేజర్ న్యూస్ ఃసిటీసెంట్రల్ లైబ్రరీ శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారి ఆలయానికి గోషామహల్ శాఖా గ్రంథాలయానికి చెందిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ప్రశాంతి రూ.15వేలు విలువైన బీరువాను బహుకరించారు. భక్తితో ఈ సేవను అందివ్వడం జరిగిందని ఆమె ఓ ప్రకటనలో తెలిపారు.

# బోనాల పండుగ నేపథ్యంలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్



హయత్ నగర్, మేజర్ న్యూస్ : రాచకొండ సీపీ సుధీర్ బాబు ఆదేశాల మేరకు ఎల్బీనగర్‌డీసీపీ పర్యవేక్షణలో హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. వచ్చే ఆదివారం బోనాల పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజాశాంతికి విఘాతం కలిగించే వారిపై పీడీ యాక్టు నమోదు చేస్తామని కాశిరెడ్డి హెచ్చరించారు. హయత్‌నగర్‌ఎస్‌హెచ్‌వో పల్స నాగరాజుగౌడ్, డీఐ సంతోష్ కుమార్ ఉన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 23): విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలనే కోరుతూ ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆద్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ షాద్‌నగర్ పట్టణంలో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న 8 వేల కోట్ల విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇస్టానుసారంగా ఫీజులను వసూలే చేస్తున్నాయన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి 2,13500

## రూపాయలను అందజేసిన 2007 బ్యాచ్ సభ్యులు

మంచాల, మేజర్ న్యూస్ (జులై 23): మంచాల గ్రామానికి చెందిన పసుల వెంకటేష్ ముదిరాజ్, భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నాడు.గత పది రోజుల క్రితం స్టేషన్లో విధుల్లో ఉండగా గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించారు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మంచాల గ్రామంలో బుధవారం దశదినకర్మ నిర్వహించారు.

సూర్య
www.suryaa.com
గురువారం
24 జూలై 2025

# బండి రమేష్ చేతుల మీదుగా దివ్యాంగురాలికి వీల్‌చైర్ పంపిణీ

## మానవత్వం చాటుకున్న దేవరింటి మస్తాన్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : కూకట్‌పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కాం(గ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, శ్రీ వివేకానంద నగర్ కంటెస్టెడ్ (పెసిడెంట్, వి.టీమ్ అధ్యక్షుడు దేవరింటి మస్తాన్ రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు. కాలనీకి చెందిన దివ్యాంగురాలికి అండగా నిలిచారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాం(గ్రెస్ ఇన్‌చార్జి చేతుల మీదుగా రోడ్డు నెంబర్ 10లో నివాసం ఉండే పి.సన్యాసిరావు కూతురు కృష్ణవేణికి వీల్‌చైర్ అందించారు. తన అభిమాన నాయకుడు బండి రమేష్ జన్మదినం సందర్భంగా ఆయన చేతుల మీదుగానే వీల్‌చైర్ అందించినందుకు సంతోషంగా ఉందని మాస్తాన్‌రెడ్డి అన్నారు. దివ్యాంగురాలికి వీల్ చైర్ సాయం చేసిన మస్తాన్‌రెడ్డిని ఈ సందర్భంగా బండి రమేష్ అభినందించారు. సేవా కార్య(క్రమాలతోనే (ప్రజల్లో గుర్తింపు వస్తుందని చెప్పారు. ఈ కార్య(క్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, శివచౌదరి, రమణ, జమీల్ భాయ్, సాజిద్, కాం(గ్రెస్ డివిజన్ సీనియర్ నాయకుడు రవీందర్ ముదిరాజ్, ఆదినారాయణ, సతీష్‌రెడ్డి, బొంత రవి, సత్య నారాయణ, పవన్ కుమార్, రమేష్ ఆచారి, అనిల్‌తో పాటు కాం(గ్రెస్ కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# వివి నగర్‌లో ఘనంగా తొట్టెల ఊరేగింపు

## పాల్గొన్న బండి రమేష్, జీవీఆర్, మస్తాన్‌రెడ్డి

అల్లాపూర్, మేజర్‌న్యూస్ : హైదరాబాద్‌లో జరిగే ఆషాడమాస బోనాలకు (పపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాం(గ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. తెలంగాణా సాంస్కృతిక వైభవానికి (పతీకగా నిలిచే బోనాల పండుగను రేవంత్ సర్కార్ గతంలో కంటే అద్భుతంగా నిర్వహించిందని చెప్పారు. అల్లాపూర్ డివిజన్ శ్రీ వివేకానందనగర్‌లో పోతుగంటి సుధాకర్ అమ్మవారి సేన దీపక్ కుమార్, రాజేష్, సాయితేజ మల్లిఖార్జునరెడ్డి, సూర్య, శ్రీధర్, వెంకటసాయి, పుష్కల్, శరత్, యశ్వంత్‌రెడ్డి టీం నిర్వహించిన తొట్టెల మహోత్సవంలో పార్టీ సీనియర్ నాయకుడు దేవరింటి మాస్తన్‌రెడ్డితో బండి రమేష్, జీవీఆర్ పాల్గొన్నారు. శ్రీ నల్లపోచమ్మ తల్లికి పూజలు చేసి తొట్టెల ఊరేగింపులో పాల్గొన్నారు. రవీందర్ ముదిరాజ్, ఆదినారాయణ, సతీష్‌రెడ్డి,



బొంత రవి, సత్యనారాయణ, సత్యనారాయణ, పవన్ కుమార్, రమేష్, ఆచారి, అనిల్ కాం(గ్రెస్ కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను పరిశీలించిన కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : (డైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తున్నామని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజఫర్ అహ్మద్ నగర్ కాలనీ నుంచి దీప్తి శ్రీ నగర్ కాలనీ వరకు తలెత్తిన (డైనేజ్ సమస్యను బుధవారం జలమండలి అధికారులు జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి ,డీజీఎం నారాయణ లతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్ లో (డైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా పనులు చేపడుతున్నట్లు తెలిపారు.మౌలిక వసతుల కల్పనకు (పథమ (పాధాన్యతనిస్తూ ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్య(క్రమంలో జలమండలి మేనేజర్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, అమ్మవారి కరుణాకటాక్షాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ (ప్రజలపై ఉండి వారంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నట్లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ (క్రిష్ణ అన్నారు. బుధవారం మెదక్ నియోజకవర్గం నాగ్సాన్ పల్లిలోని ఏడుపాయల వన దుర్గా దుర్గా భవాని అమ్మవారిని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ (క్రిష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి (ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్య(క్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ నర్సింగం భరత్ కుమార్, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, మాజీ వార్డ్ మెంబర్ ఇం(ద్రసేన, దుండిగల్ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు మైసిగరి (శ్రీకాంత్, నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.



తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కోశాధికారిగా ఫైటర్స్ యూనియన్ సెక్రటరీ ఆలెక్స్ ని ఏకగ్రీవంగా కౌన్సిల్ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అలెక్స్ మాట్లాడుతూ కార్మికులకు న్యాయం జరిగే విధంగా ముందు ఉంటానని, (పొడ్యూసర్ లకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారం కొరకు ముందు ఉంటానని చెప్పడం జరిగినది. నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న తోటి 24 సంఘాల నాయకులకు ధన్యవాదములు తెలిపారు. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

# వేంకటేశ్వర నగర్‌లో జలమండలి అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి మేజర్ న్యూస్: వేంకటేశ్వర నగర్‌లో కార్పొరేటర్ సామల హేమ జలమండలి అధికారులతో కలిసి పర్యటించారు. నూతన సీసీ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్న సందర్భంలో 7 ఇండ్లకు నల్ల కనెక్షన్ లేనందున కార్పొరేటర్ సామల హేమ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆమె జలమండలి జనరల్ మేనేజర్ వినోద్‌తో పర్యటించారు. నల్ల కనెక్షన్‌కు భూమిలో బండ ఉండడం వల్ల కనెక్షన్ తీసుకోవడం కష్టంగా ఉంటుదని తెలిపారు.ఒకవేళ నల్ల కనెక్షన్ తీసుకున్న (పెజర్ రాదు అని స్థానికులకు తెలిపారు. త్వరగా రోడ్డు పనులు పూర్తి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్య(క్రమంలో వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ వినోద్, మేనేజర్ నవ్య, నాయకులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### నూతన బస్ స్టాప్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తమ పెద్దల జ్ఞాపకార్థం దుందుముల్ల ఇం(ద్రసేనారెడ్డి (ప్రయాణికులకు సౌకర్యంగా ఉండేవిధంగా ఎచ్ఎఎల్ కాలనీలో ఒక బస్‌షెల్టర్ ను నిర్మించాడు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్ ఎచ్ఎఎల్ కాలనీలో దుందుముల్ల రాధమ్మ, లక్ష్మి నారాయణ రెడ్డి, దుందుముల్ల వెంకట రంగా రెడ్డి జ్ఞాపకర్ధంగా దుందుముల్ల ఇం(ద్రసేనారెడ్డి నిర్మించిన నూతన బస్ స్టాప్ ను బుధవారం మాజీ ఎమ్మెల్యే, కాం(గ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన (శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా హాజరై బస్ స్టాప్ ను (ప్రారంభించారు. అనంతరం ఎచ్ఎఎల్ కాలనీవాసులకు, వృద్ధులకు, విద్యార్థులకు అందరికి అందుబాటులో ఈ నూతన బస్ స్టాప్ నిర్మించిన ఇం(ద్రసేనా రెడ్డిని శాలువాతో సత్కారించి అభినందించారు. ఈ కార్య(క్రమంలో ఇం(ద్రసేనారెడ్డి, కెకెఎం (ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, చిత్తరమ్మ ఆలయ చైర్మన్ కూన అంత్తయ్య గౌడ్, ఆర్. బాలరాజు, పి. మహేందర్ రెడ్డి, ఇం(ద్రసేన గుప్తా, డి. లక్ష్మీనారాయణ రెడ్డి, డి. ఎల్లారెడ్డి, డి. సంజీవ రెడ్డి,ఎం. సంజీవ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, (శ్రీరాములు, యాదగిరి, వేణుగోపాల్ రెడ్డి, వర్మ, యాంసాగర్, గౌరిశెట్టి శివ, హఫీజ్ అలీ, ఆరిఫ్, నబి, డాన్ శీను, రమేష్, యశ్వంత్ రెడ్డి, కాలానీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా అర్ధరాత్రి మట్టితవ్వకాలు





హయత్ నగర్, మేజర్ న్యూస్: మనసురాబాద్ డివిజన్లోని ఆటోనగర్ పార్కింగ్ (ప్రాంతం సర్వేనెంబర్ 38 లో మట్టి మాఫియా రాజ్యమేలుతోంది. ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే మట్టితో కాలు జరుపుతున్నారు. తెల్లవారి లోగో వందల కొద్ది టిప్పర్లతో మట్టిని ఆక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. (ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ జేబులు నింపుకుంటున్నారు. మంగళవారం అర్ధరాత్రి మట్టి అక్రమ రవాణా చేస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేయడంతో వనస్థలిపురం పోలీసులు అక్రమ తవ్వకాల వద్దకు చేరుకోవడంతో తవ్వకాలు చేస్తున్న హిటాచి డ్రైవర్లు పరారయ్యారు. పోలీసులు మట్టిలోడుతో ఉన్న లారీని ఫీజు చేసి స్టేషన్ కి తరలించారు. మరో 10 లారీలు తవ్వకాల వద్ద ఉండగా పనులు నిలిపివేశారు. అనుమతులు లేకుండా అర్ధరాత్రి మట్టితో రకాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక (ప్రజలు కోరుతున్నారు.